# లోక్ సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల పాత్ర కీలకం

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు




నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 22, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు






**581 ఎకరాల ఆసామి అయిన లక్ష్మీనరసింహునికి ధూప దీప నైవేద్యాలే కరువు...**

# దేవుడికే శఠగోపం

**హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డలో చారిత్రక ప్రాశస్తి కలిగిన అనంత పద్మనాభుని దేవాలయంగా ఆదివరాహ లక్ష్మినృసింహవేణుగోపాలస్వామి ప్రాచీన ఆలయంగా కాకతీయరాజు బొల్లంరాజు నిర్మించిన ఆదివరహ లక్ష్మినర్సింహ వేణుగోపాలస్వామి ఆలయం దేవాదాయ భూములు కౌలుకు తీసుకున్న రైతులు చెల్లించకపోవడంతో 581 ఎకరాల ఆసామిగా ఉన్న ఆ లక్ష్మినృసింహుని ఆలయంలో ధూప దీప నైవేద్యాలు, ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించడం, దేవాలయం అభి వృద్ధి పాలకవర్గానికి భారంగా మారుతున్న పరిస్థితి ఉంది. రాష్ట్రం నలుమూలలనుంచి వేలాది మంది భక్తులు ఈ స్వామివారి దర్శనం కోసం నిత్యం వస్తూ ఉంటారు.

వివరాలు 2 లో..


- కౌలు చెల్లించని 350 మంది రైతులు..
- ఆలయ అభివృద్ధికి అడ్డుగా కౌలు రైతులు
- కౌలు చెల్లించరు వేరేవ్వరినీ చేసుకోనివ్వరు
- నోటీస్‌లిచ్చినా స్పందన లేదు




- 18 మంది సభ్యులతో కమిటి
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 21 వ్యవసాయ మార్కెట్‌లు
- నామినేటెడ్ పదవులపై కాంగ్రెస్ దృష్టి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** వ్యవసాయ మార్కెట్‌లకు కొత్త పాలకవర్గాలు ఏర్పడనున్నాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు త్వరలోనే నూతన పాలకవర్గాల నియామకం చేపడతామని ప్రకటించడంతో కొత్త పాలకవర్గాలు ఏర్పడనున్నాయి. కొత్తగా వచ్చే పాలకవర్గ పదవికాలం మూడు సంవత్సరాల వరకు ఉండే అవకాశం ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 21 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, కమిటీ సభ్యులను సాధ్యమైనంత తొందరలో నియమించనున్నారు. ఈ మేరకు 21 మార్కెట్‌లకు రిజర్వేషన్‌లు సైతం ఖరారు అయ్యాయి.

2 లో..



# గంజాయి నివారణలో పోలీస్ యంత్రాంగం పటిష్టంగా పని చేస్తుంది

- గంజాయి విక్రేత అరెస్ట్
- మేళ్లచెరువు పిఎస్‌లో ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు
- విద్యార్థులు వ్యసనాలకు అలవాటు పడొద్దు
- మంచి భవిష్యత్ లక్ష్యంగా పెట్టుకొని కష్టపడాలి
- తల్లిదండ్రులు పిల్లలను, ఉపాధ్యాయులు విద్యార్థులను గమనిస్తూ ఉండాలి



16లో...

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో

# ఓ దళిత మహిళ ఆవేదన..

కందులవారిగూడెం మాజీ సర్పంచ్ భర్త ఉద్యోగం నుండి తీసేశాడని ఆవేదన...

మల్టిపర్పస్ వర్కర్‌గా మూడేండ్లుగా విధులు,

ఇటీవల పాలవర్గం తీర్మాణంతో తొలగింపు...



16లో...

# మార్కెట్ కమిటీ రిజర్వేషన్‌లు ఖరారు

మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట ఓసీ జనరల్, తుంగతుర్తి ఓసీ జనరల్, తిరుమలగిరి ఓసీ మహిళ, కోదాడ ఎస్టీ మహిళ, నేరెడు చర్ల బీసీ మహిళ, హుజుర్‌నగర్ ఓసీ మహిళ, శాలిగౌరారం ఓసీ జనరల్, మాల్ ఓసీ మహిళ, నిడమనూరు బీసీ జనరల్, చిట్యాల ఓసీ మహిళ, చండూరు బీసీ జనరల్, దేవరకొండ ఓసీ జనరల్, మిర్యాలగూడ ఓసీ మహిళ, హాలియా ఓసీ జనరల్, నకిరేకల్ ఓసీ మహిళ, నల్గొండ బీసీ జనరల్, మోత్కూరు బీసీ మహిళ, చౌటుప్పల్ బీసీ జనరల్, వలిగొండ ఎస్టీ జనరల్, ఆలేరు ఓసీ మహిళ, భువనగిరి ఎస్సీ మహిళకు రిజర్వేషన్ చేశారు. రిజర్వేషన్‌లు ప్రకటించడంతో కొత్త పాలకవర్గాల్లో స్థానం సంపాదించుకునేందుకు పైరవీలు మొదలయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవుల పంపకంపై దృష్టి సారించడంతో పదవులు పొందేందుకు నాయకులు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ కమిటీ పాలకవర్గాల పదవి కాలం మూడేండ్ల వరకు పెంచాలని నిర్ణయించడంతో పైరవీలు ఊపందుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తులు పశుగణ మార్కెట్ చట్టం 1966 సెక్షన్5 (1) ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం ఒక్కొక్క మార్కెట్‌కు 18 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. మార్కెట్ కమిటీ పరిధిలోని సన్నకారురైతులు, ఇతర వ్యవసాయ ఉత్పత్తిదారులు, పశుగణ ఉత్పత్తిదారులు ఈ కమిటీల్లో స్థానం పొందేందుకు అర్హులు. కనీసం ఐదుగురు సభ్యులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెంది మహిళలై ఉండాలి. కమిటీల్లో లైసెన్స్ కలిగిన వ్యాపారులు ఇద్దరు ఉండాల్సి ఉంటుంది. నలుగురు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉండాలి. జిల్లా మార్కెట్ శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖ అదికారుల్లో ఎవరో ఒకరు సభ్యులుగా ఉంటారు. మార్కెట్ పరిధిలోని పీఏసీఎస్ సహకార మార్కెటింగ్ సంఘాల నుండి ఒకరు సభ్యుడిగా ఉంటారు. మార్కెట్ కమిటీ పరిధిలోని మేయర్, మున్సిపల్ చైర్‌పర్సన్, గ్రామసర్పంచ్‌ల్లో, ఒకరు సభ్యులుగా ఉంటారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌ను 12 మంది రైతుల నుండి ఒకరిని నియమిస్తారు. వైస్ చైర్మన్‌ను లైసెన్స్ ట్రేడర్స్ సభ్యుల నుండి లేదా రైతు సభ్యుల నుండి నియమిస్తారు. వ్యవసాయ మార్కెట్ చట్టం మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్‌లు నిర్ణయించారు. రిజర్వేషన్‌లు ఖరారు కావడంతో కొత్త పాలకవర్గాలు త్వరలోనే కొలువు తీరనున్నాయి. ఈ మేరకు ఆశావాహులు ఎవరి ప్రయత్నాల్లో వారు నిమగ్నమయ్యారు. రాష్ట్ర మంత్రులు, ముఖ్యమంత్రిని ప్రసన్నం చేసుకుంటున్నారు. నామినేటెడ్ పదవులను కట్టబెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టి సారించడంతో ఆశావాహులు పైరవీలు ముమ్మరం చేశారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రభుత్వం కూడా మార్కెట్ కమిటీ పాలకవర్గాలను నియమించే దిశగా పావులు కదుపుతుంది. మొదటి నుండి పార్టీనే నమ్ముకుని క్రియాశీలకంగా పనిచేస్తున్న వారిని గుర్తించి వారికి పదవులను కట్టబెట్టి ఎన్నికల్లో వారి సేవలను ఉపయోగించుకోనున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలుచుకునే దిశగా కాంగ్రెస్ అడుగులు వేస్తుంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర మంత్రివర్గాన్ని కూడా విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరో ఆరు, ఏడుగురుకి మంత్రి వర్గంలో స్థానం కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నారు. అంతేకాకుండా వివిధ కార్పొరేషన్‌లకు చైర్మన్‌లు, సభ్యులను కూడా నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్డ్ విడుదల అయ్యేలోపే నామినేటెడ్ పదవుల పందారం పూర్తిగావించనున్నారు. ఇదిలా ఉండగా కొత్తగా మార్కెట్ కమిటీ పాలకవర్గాలు కొలువుదీరితే రైతుల సమస్యలు పరిష్కారం కానున్నాయి.

# దేవుడికే శఠగోపం



మొదటి పేజీ తరువాయి

అతి ప్రాచీనమైన ఈ దేవాలయం నిర్వహణకు దేవాదాయ భూమి 581 ఎకరాలు ఉన్న దేవాలయం అభివృద్ధి అలాగే దేవాలయానికి వచ్చే రహదారి కూ డా సక్రమంగా లేకపోవడం పట్ల భక్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అనేక సంవత్సరాలుగా ఈ దేవాలయ భూములు గోపాలపురం, మాధవరాయినిగూడెం, హుజూర్‌నగర్, రాయినిగూడెం, ముత్యాలనగర్‌కు చెందిన 350 మంది రైతులు కౌలు కొరకు తీసుకొని ప్రతి సంవత్సరం కౌలు చెల్లించే విధంగా ఒప్పందం చేసు
కున్నారు. సదరు కౌలు ప్రస్తుతం ఎకరానికి రూ.4 వేలు చెల్లించాల్సి ఉంది. మొత్తంగా ప్రతి సంవత్సరం ఆలయానికి కౌలు కింద రైతులద్వారా రూ.18.60లక్షలు కౌలు రావాల్సి ఉండగా ఒకరిద్దరు మాత్రమే కౌలు చెల్లిస్తున్న పరిస్తితి ఉంది. దేవాదాయ భూములకు సమీపంలోనే పెద్ద చెరువు ఉండటం వల్ల సాగుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సంవత్సరానికి రెండు పంటలు ఇక్కడ పండుతుంది. కానీ అలా పంట పండించుకుంటున్న కౌలు రైతులు ప్రతి సంవత్సరం తాము చెల్లించాల్సి న ఎకరానికి రూ.4 వేల కౌలు మాత్రం చెల్లించకుండా ప్రతి ఏడు లక్షల రూపాయలు దేవాదాయ భూములలో పంటలమి ్మ ఆర్జిస్తూ కౌలు చెల్లించేందుకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారు. దేవాలయ యాజమాన్య కమిటి, ఈవోలు కౌలు ఇవ్వని వారికి ఎన్ని నోటీసులు ఇచ్చినా కొందరు తీసుకోవడం, మరికొందరు నిరా కరించడం జరుగుతుందే తప్ప కౌలు చెల్లించేందుకు ముందుకురాని పరిస్థితి ఈ దేవాదాయ భూముల వ్యవహారంగా మారింది. కౌలు చెల్లించని వారిని తొలిగించి వేలంలో వేరే రైతులకు కౌలు కొరకు సదరు పొలాలను ఇచ్చినా పాత కౌలుదారులు వారిని సేద్యం చేయనీయకుండా అడ్డుకుంటున్నట్లు దేవాలయ చైర్మన్, పాలక వర్గం పేర్కొంటున్నారు. నియోజకవర్గంలో ఏ దేవాలయానికి లేని వందలాది ఎకరాలు ఈ దేవాలయానికి ఉన్నా అన్ని ఉన్నా అల్లుడి నోటిలో శని అనే సామెత మాదిరిగా దేవాలయం అభివృద్ధికి ఈ భూముల నుంచి వచ్చే ప్రతి సంవత్సర ఆదాయం రూ.18.60లక్షలు మాత్రం రాకపోవడం శాపంగా మారింది. కౌలువసూలు విషయంలో దేవాదాయశాఖ, రెవెన్యూ, పోలీస్‌శాఖలు సంయుక్తంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తే తప ్ప సంవత్సరాల తరబడి రావాల్సిన పెండింగ్ కౌ లు డబ్బులు వసూలు అయ్యే పరిస్థితి లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేసి కౌలుచెల్లించని మొండి రైతు లను తొలగించి సక్రమంగా కౌలు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్న రైతులకు భూములను కేటాయించాలని దేవాలయ అభివృద్ధికాముకులు, భక్తులు, బూరుగడ్డ వాసు లు కోరుతున్నారు.

దేవాలయ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల వ్యాపారం...

బూరుగడ్డ దేవాలయం భూములలో కొంత మంది నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల వ్యాపారం చేసుకుంటూ లక్షలు ఆర్జిస్తున్న పరిస్తితి గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ జరుగుతుంది. బూరుగడ్డ గ్రామ సమీపంలో దేవాదాయ భూములలో వెలసిన గోపాలపురం గ్రామం ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో ఉన్న దే వాదాయ భూమి 16 ఎకరాలలో 6నుంచి 8 మంది వ్యక్తులు ఇటుక బట్టీల వ్యాపారాన్ని జోరుగా సాగిస్తూ ప్రతి సంవత్సరం లక్షల రూపాయలు సంపాదిస్తున్నట్లు తెలుస్తుంది. అసలు భూమి కౌలుకు తీసుకున్న కౌలు రైతులు వేరే వారికి దేవాదాయశాఖ అనుమతి లేకుండానే సంవత్సరానికి రూ.40 నుంచి రూ.50వేలు ఇచ్చే విధంగా సబ్ లీజ్‌కు ఇచ్చి దేవుని భూమి తమ భూమి అన్నట్లు అక్రమంగా డబ్బులు సంపాదిస్తూ దేవాదాయ భూములతో ఇటుకల అక్రమ వ్యాపారాలు చేయడం ఏమిటని అనేక మంది ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు దేవుని భూముల్లో ఇటుకల వ్యాపారం,మరోవైపు రహదారికి సమీపంలోనే ఈ వ్యాపారం నిత్యం మూడు పువ్వులు, ఆరు కాయలుగా జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ విషయంలో దేవాదా యశాఖ అధికారులను ప్రశ్నిస్తే నోటీస్‌లు ఇచ్చామనే సమాధానం తప్ప వారిపై చట్టపరమైన చర్యలు ఎందుకు చేపట్టరోఅర్థం కాని పరిస్థితి కనపడుతుంది. దేవాదా య భూములలో పంటలు పండించుకొని కౌలు చెల్ ్లించేందుకు ఇవ్వవలసిన వారికి మాత్రమే ప్రతి సంవత్సరం వేలం ద్వారా ఇవ్వాల్సిన కౌలు ఒప ్పందం చేసే సమయంలో అధికారులు ఈ విషయంలో ఎందుకు స్పందించడం లేదు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అయితే ఇటుక బట్టీల యజమానులు ప్రతి సంవత్సరం కొ ంతమంది సంబంధిత అధికారులకు, అనుమతులు ఇచ్చే అధికారులకు వేల రూపాయల్లో ముడుపులు ఇస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఒకవైపు కౌలు చెల్లి ంచని రైతులు, మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల వ్యాపారం చేస్తూ మరి కొందరు ఇష్టారాజ ్యంగా డబ్బులు సంపాదిస్తూ దేవాదాయ భూములను వాడుకుంటుంటే అధికారులు మొద్దునిద్ర ఇప్పటికైనా వీడి దేవాలయ భూములకు రక్షణ కల్పించాలని భక్తులు, ప్రజలు కోరుతున్నారు.





# ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం నుంచి అధికారుల వాటా ఎంత

మహ్మద్ శోభన్ పట్టణ అధ్యక్షులు

స్కాలర్‌షిప్ ఫీజ్ రియంబర్స్‌మెంటతోపాటు నగదు వసూలు చేస్తున్న యాజమాన్యం

చర్యలు ఉండవా...అధికారులు పట్టించుకోరా



**దేవరకొండ, 21ఫిబ్రవరి, ప్రభాతవార్త:** ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు హాల్‌టికెట్ ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న కళాశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ పట్టణాధ్యక్షులు మహ్మద్ శోభన్ అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రాక ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజ్ రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయలేదని, నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం వెంటనే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని కళాశాలలో స్కాలర్‌షిప్, రియంబర్స్‌మెంట్‌తోపాటు 5వేల నగదు చెల్లించాలని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం విద్యార్థులపై భారం మోపుతున్నారని ఆరోపించారు. అయా కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో జిల్లావ్యాప్తంగా ఆంధోళనకు పిలుపునిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్త్యా రాజేష్, మూడవత్ అఖిల్, రామవత్ కళ్యాణ్, మానవత్ రమేష్, కేతావత్ రవీందర్, బాణవాత్ రాందాస్ పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి - కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మహాత్మాగాంధి యునివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ నెల 26న కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫి శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండ యువతకు పిలుపునిచ్చారు. బుధవారం బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయంలో మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన టాస్క్ మరియు తెలంగాణ ఫిసిలిటీ మెనేజ్మెంట్ కౌన్సిల్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతీ యువతీ, యువకుడికి ఉద్యోగ ఉపాధి కలిగించేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రతి రోజు వివిధ సంస్థలతో చర్చిస్తూ నిజమైన సంస్థల్ని గుర్తించి జాబ మేళాను నిర్వహిస్తున్నామని, రాబోయే రోజుల్లో నల్గొండలో స్కిల్ సెంటర్ ద్వారా ఒక్కో సెషన్‌లో పదివేల మందికి ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగ కల్పన చేస్తామని ఆయన ప్రకటించారు.

## 110 గొర్రెల చోరీ

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

జీవనోపాధి కోసం గొర్రెల పెంపకం చేస్తున్న మండలంలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన రేగట్టె భూపాల్ రెడ్డి వయసు 60 సం॥లు యల్లారెడ్డిగూడెం గ్రామ శివారులోని గ్రీన్ సిటీ వెంచర్ ప్రక్కన గల తన భూమిలో ఒక షెడ్డు నిర్మించి 110 గొర్రెలను సూపర్‌వైజర్ పర్యవేక్షణలో పెంచుతుండగా ఈ నెల 15న అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని దొంగలు ఆ గొర్రెలను దొగించినారని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.

## ఉత్సాహంగా వీడ్కోలు సంబరాలు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** పట్టణ కేంద్రంలోని లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఉత్సాహంగా ఫేర్వెల్ పార్టీని నిర్వహించారు. వివిధ తరగతులకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు తమ ఆటపాటలతో సంతోషాన్ని ప ంచుకున్నారు. విద్యార్థుల తమ భవిష్యత్తులో, అదే విధంగా పరీక్షల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వివరించారు. ఎటువంటి ఒత్తిడులకు లోను కాకుండా పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్ పాపయ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

### చందులాల్ తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్



***నాగార్జునసాగర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:***
నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో ఈనెల 25న నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని తెలంగాణ సోసల్ మీడియా కన్వీనర్ చందులాల్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా బానవత్ చందులాల్ నాయక్ మాట్లాడుతూ సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రాంగణంలో సాగర్ నియోజకవర్గ స్థాయిలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సంత్ సేవాలాల్ శాంతి స్వరూపని, ఆయన చూపిన అడుగు జాడల్లో బంజారాలంతా నడుచుకోవాలని అన్నారు. సేవాలాల్ మహారాజ్ అహింసా సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించచూపారని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జయంతిని నిర్వహించడం హర్షణీయమన్నారు. నాగార్జున సాగర్ కొండ మున్సిపాలిటీలో నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ నిర్వహించే సేవాలాల్ జయంతి వేడుకలను నియోజకవర్గం, మండల గ్రామ స్థాయి గిరిజన నాయకులు, గిరిజన ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో తెలిపారు.

# అనుమానస్పదంగా ఆనారోగ్యంతో వ్యక్తి మృతి

**పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి21,ప్రభాతవార్త:**
అనుమానస్పదంగా ఆనారోగ్యంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని నంభాపురం గ్రామంలో బుదవారం నాడు చోటు చేసు కుంది, గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నంభాపురం గ్రామాన్నికి చెందిన రమావత్ భీమా 48సం, గత రెండు మూడు రోజులుగా తీవ్ర ఆనారోగ్యంతో బాదపడుతుంటే అదే గ్రామంలోని ఆర్ఎంపి డాక్టర్ వద్ద చికిత్స చేయించినారు,కానీ బుదవారం నాడు కడుపులో నోప్పి విపరీతంగా రావడంతో హాలియాలోని ఆదిత్య హాస్పిటల్‌కు తీసుకెళ్లారు,అక్కడి డాక్టర్ పరిశీలించి రమావత్ భీమా మార్గమాద్యలోనే చనిపోయినట్లు నిర్ధారించినట్లు బందువులు తెలిపినట్టు పోలీసులు తెలిపారు,మృతున్ని బార్య రమావత్ సైది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గుడిపల్లి ఎస్ఐ డి.నర్సింహులు తెలిపారు.



# క్రీడలు మానసిక ఉల్లాసం శరీర దారుణ్యాన్ని పెంపొందిస్తాయి

### నల్లగొండలో అట్టహాసంగా ప్రారంభమైన క్రికెట్ పోటీలు

### క్రికెట్ పోటీలను ప్రారంభించిన వరల్డ్ హిందూ లయన్స్ ఫౌండర్, బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా సభ్యులు పెరిక సురేష్



***నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:***
క్రీడలు మానసిక ఉల్లాసం శరీర దారుడ్యాన్ని పెంపొం దిస్తాయని, గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని వరల్డ్ హిందూ లయన్స్ క్లబ్ ఫౌండర్, బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా సభ్యులు పెరిక సురేష్ అన్నారు. నల్లగొండ పట్టణంలో అట్టహాసంగా క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. మేకల అభినవ స్టేడియంలో తెలంగాణ వరల్డ్ హిందూ లయన్స్ ఆధ్వర్యంలో నల్లగొండ పార్లమెంట్ స్థాయి క్రీడా పోటీలు క్రికెట్, సపక్ తక్రా బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడోత్సవాలను వరల్డ్ హిందూ లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా నెంబర్ పెరిక సురేష్ ప్రారంభించారు ఈ సందర్భంగా పెరిక సురేష్ మీడియాతో మాట్లాడుతూ కేలో ఇండియా, కేలో తెలంగాణ జీతో నల్లగొండ అనే నినాధంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ యువత కోసం 38 మండలాల నుంచి 16 క్రికెట్ టీంలో ఈ పోటీల్లో పాల్గొన్నాయన్నారు. క్రీడల్లో కూడా పోటీతత్వం పెంచాలనే లక్ష్యంతో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఓబిసి మోర్చా నేషనల్ ప్రసిడెంట్ ఎంపి రాజ్యసభ మెంబర్ పార్లమెంటరీ బోర్డు మెంబర్ డాక్టర్ కె. లక్ష్మణ్ ప్రోత్సహకరం ఉందన్నారు. జిల్లా నుండి 16 టీములు పాల్గొనడం నాకు చాలా అనందంగా ఉందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పిన విధంగా 370 ఎంపి సీట్ల దేశవ్యాప్తంగా సాధిస్తామని 400 సీట్లు కూడా ఎన్‌డిఏ భాగస్వామ్యంతోని గెలవ బోతు న్నామని తెలియజేశారు. క్రికెట్‌లో గెలుపొందిన మొదటి బహుమతి రూ. 50వేలు, రెండవ బహమతి రూ. 30వేలు, మూడవ బహుమతి రూ. 10వేలు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి మక్బుల్ అహ్మద్, తెలంగాణ సపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రేమ్‌రాజ్, స్పోర్ట్స్ మేనేజర్ బి. వెంకటేష్, సెపక్ తక్రా జాతీయ క్రీడాకారులు వికేష్ కుమార్, జిల్లా కార్యదర్శి ఎండి జహ్రీవుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

***నాగార్జునసాగర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:***



మన మాతృభాష ఎంతో గొప్పదని మన భావాలను మాతృ భాషలో మాత్రమే స్పష్టంగా వ్యక్తం చేస్తామన్నార. మనకు చిన్నతనం నుంచి మాధుర్యాన్ని పంచిన మాతృ భాషను మరువకూడదన్నారు. అదే విధంగా ఇతర భాషలను కూడా నేర్చుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ తమ మాతృ భాషను మాట్లాడుతూ భాష పరిరక్షణకు కృషి చేయాలన్నారు. పిల్లలకు మాతృ భాష గొప్పతనం తెలియజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రన్సిపాల్ రజనీకాంత్, ఏటిపి రమేష్, ధనమ్మ, ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి

### సీడీపీవో పద్మావతి

***హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 21:***
అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యాబుద్దులు నేర్చుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. బుధవారం ప్రాజెక్టు అనుముల పరిధి హాలియాలోని గురుకుల పాఠశాలలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ వారిచే బాలికలకు బేటీ బచావో, బేటీ పడావో, స్వరక్షడే, డీహెచ్ ఎండబ్ల్యు, బాలిక సాధికారత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా న్యూట్రిషన్ వివరాలు, సెల్ఫ్ డిఫెన్స్, ఉమెన్ ట్రాఫికింగ్ గురించి తెలియజేశారు. అదే విధంగా రక్తహీనత రాకుండా రాగిజావలాంటి మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అమ్మాయిల అభివృద్ధికి అటంకంగా ఉన్న బాల కార్మికత, హత్యాచారాలు, బాల్య వివాహాలు నిర్లక్ష



రాస్యత పై బాలికలకు అవగాహన కల్పించారు. అదే విధంగా బాలికలు రోజు యోగా, ధ్యానం చేయడం వల్ల శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత, చురుకుదనం, ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజ్వల కోఅర్డినేటర్ అనిల్‌కుమార్, అంబర్‌సింగ్, మిధాలీరాజ్, లక్ష్మి, ప్రియాంక, స్నేహా, గురుకుల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

***హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 21:***



ఈనెల 25వ తేదీన నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని అల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ బాబురావునాయక్ పిలుపునిచ్చారు. బుధవారం హాలియాలోని అర్అండ్‌బి అతిధి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గం లోని బంజారా సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగు లు, మహిళా నాయకులు, విద్యార్థి నాయకులు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు అంగోతు భగవాన్ నాయక్, సంఘం నియోజకవర్గ అధ్యఉలు ధనావత్ భాస్కం నాయక్, ప్రచార కార్యదర్శి రమావత్ రవినాయక్, కోశాధికారి సక్రునాయక్, సపావత్ పాండునాయక్, మేరావత్ మునినాయక్, సర్ధార్‌నాయక్, శంకర్‌నాయక్, నాగేందర్‌నాయక్, ప్రసాద్‌నాయక్, పాండునాయక్, నాగేశ్వర్‌రావు నాయక్, నరేష్‌నాయక్, దత్తునాయక్, మంగ్తానాయక్, బుర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలందించిన డాక్టర్లకు వైద్యరత్నతో సత్కారం

***నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:***




ప్రతి సంవత్సరంలో సమాజంలో ఉత్తమ సేవలు అందిస్తున్న నల్లగొండ జిల్లాలకు చెందిన డాక్టర్లకు వైద్యరత్న బిరుదులతో హైద్రాబాద్ రవీంద్ర భారతిలో మదర్ ఫౌండేషన్ 15వ వార్షికోత్సవం సందర్భంగా శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. నల్లగొండ పట్టణం నుండి ఐఎంఏ నీలగిరి బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి, ఐఎంఏ నీలగిరి బ్రాంచ్ కోశాదికారి డాక్టర్ ప్రవీణ్, ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ విశ్వజ్యోతి, ఐఎంఏ జాయింట్ సెక్రటరీ డాక్టర్ కీర్తి రెడ్డిలకు వైద్యరత్న బిరుదుతో మహిళా జడ్జ్ నంద, పాండు, శర్మ, డా. ఆశిష్‌చౌహాన్, రాఘవ, మల్లికార్జున్‌లు ఉత్తమ సేవలందించిన డాక్టరును సత్కరించారు. ఈ సందర్భంగా ఐఎంఏ నీలగిరి బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ అనితరాణి మాట్లాడుతూ మదర్ ఫౌండేషన్ ప్రకటించిన వైద్యరత్న బిరుదుతో మరింత బాధ్యతను పెంచిందని సమాజంలో ఇంకా చురుగ్గా సేవలను అందిస్తామన్నారు. వైద్యరత్న బిరుదను ఇచ్చినందుకు మదర్ ఫౌండేషన్‌కు సర్వదా కృతజ్ఞతలు తెలిపారు. వైద్యరత్న అవార్డులు అందుకున్న డాక్టర్లు అందరిని కూడా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్స్ అభినందనలు తెలిపారు.

## 10వ తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన

*నడిగూడెం,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*




మండల కేంద్రమైన నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం 10వ తరగతి ఇంటర్నల్ మార్కులను, రికార్డులను టీం సభ్యులు పరిశీలించారు. సబ్జెక్టుల వారీగా ప్రాజెక్టు వర్కులు, తదితర అంశాలను పరిశీలించారు. రికార్డుల్లో, జాబితాల్లో వేసిన మార్కులు సరిగ్గా ఉన్నాయా అన్నది చూశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. ఒక్కొక్క సబ్జెక్టుల్లో 20 ఇంటర్నల్ మార్కులు, కేటాయించారు. మంత్రిగా రికార్డులు రాసిన విద్యార్థులకు అందుకు అను గుణంగా మార్కులు వేశారా .. లేదా .. క్షుణ్ణంగా పరిశీలించారు. ఒక్కొక్క సబ్జెక్టుకు 20 మార్కులు ఇంటర్నల్‌కు కేటాయించగా 80 మార్కులకు ప్రశ్నాపత్రం ఇవ్వనున్నారు. టీం లీడర్ మైనం శోభన్‌బాబు రికార్డులను వెరిఫై చేసి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీ.హెచ్.ధనవిజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్స్ వసంత, రేణుక, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్స్ వెంకటరమణ, టీం సభ్యులు శౌరి, మిరాజ్‌ఉద్దీన్, శైలజ, లక్ష్మీనరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

*నడిగూడెం,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*



వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి జానపాటి కృష్ణ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవీన్‌రెడ్డి సౌజన్యంతో నిర్మించిన మూడు తరగతి గదులు, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డా.కొల్లు శ్రీనివాసరావు, అధ్యాపకుల విరాళంతో నిర్మించిన మరో రెండు తరగతి గదులను కృష్ణయ్య ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి దాతలు సహకరించడం అభినందనీయమని అన్నారు. నూరు శాతం ఫలితాలను వార్షిపరీక్షల్లో సాధించాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సోమయ్య, దాతలు నాగేందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, లెక్చరర్ పిచ్చిరెడ్డి, మహేష్, అబ్జల్, శ్రీధర్, కృష్ణ, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. చిన్నారులు చేసిన యోగ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## సిపియం నాయకుడి భార్యకు ఘననివాళి

*మునగాల,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*



సిపిఎం పార్టీ నాయకులు మునగాల ఎల్వి ప్రసాద్ భార్య రత్నమాల మృతిచెందడంతో ఆమె భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవవరం వెంకటరెడ్డి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మునగాల కార్యదర్శులు గడ్డం వినోద్, కిన్నర వెంకన్న, రైతు సంఘ నాయకులు దేవరం శ్రీనివాస్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

## ఏపీలో పత్రికా కార్యాలయాలు, జర్నలిస్టులపై దాడులు దురదుష్టకరం


–సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ

*మునగాల,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై భౌతిక దాడి, మంగళవారం కర్నూలులో ఉన్న ఈనాడు కార్యాలయంపై వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అనుచరులు దాడి చేసి కార్యాలయం తలుపులు, తాళాలు పగులగొట్టి కిటికీలు, అద్దాలు ధ్వంసం చేసి, భయానక వాతావరణం సృష్టించటం, ప్రజాస్వామినికి గొడ్డలి పెట్టు అని మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు ఎక్కువైయ్యాయని, ఈ మధ్య కాలంలో జర్నలిస్టులపై భౌతిక దాడులు చేసి అమానుషంగా ప్రవర్తించడం హేయమైన చర్య అని, ప్రజల పక్షాన నిలబడి, ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న మీడియా యాజమాన్యులపై కక్ష సాధింపు చర్యలకు ప్పాలడటం దారుణమని అన్నారు. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య వాతులందరూ ఖండించాలని, ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని శిక్షించాలని, ఇక మునుముందు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టాలు, న్యాయ స్థానాలు చొరవ చూపాలని కోరారు.

## మృతురాలికి కాంగ్రెస్ నాయకులు సంతాపం

*నడిగూడెం,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*



మండలంలోని చెన్నకేశవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గొబ్బి మేరమ్మ బుధవారం మృతిచెందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం ప్రకటించారు. మృతురాలు కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. మేరమ్మ భౌతికదేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఆమె చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేసిందన్నారు. సంతాపం తెలిపిన వారిలో నాయకులు బానాల నాగరాజు, పగడాల ప్రభాకర్‌రెడ్డి, భిక్షపతి, సతీష్, పుల్లయ్య, ఉపేందర్, అంజి, అర్జున్‌రావు, సుబ్బారావు, ఏపూరి సుధీర్, నీలిమ, గాంధీ, వీరయ్య, విజయరామారావు, మల్లేష్, తదితరులు ఉన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులు జెలీల్ మేరమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఎండీ ఖలీల్‌అహ్మద్, అంజయ్య, సంజీవరావు, తదితరులు మేరమ్మ మృతిపట్ల సంతాపం ప్రకటించారు.

## పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

*నడిగూడెం,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*



మార్చి 3న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి లక్ష్మీప్రసన్న అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పల్స్ పోలియో నిర్వహణపై బుధవారం మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. అధికారులంతా పల్స్ పోలియో విజయవంతానికి సహకరించాలని కోరారు. మండలంలో 26 పల్స్ పోలియో బూత్‌లలో పోలియో చుక్కలు వేయనున్నట్లు మార్చి 4,5 తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. 5 సంవత్సరాలలోపు చిన్నారులంతా పోలియో చుక్కలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో ఇమామ్, అధికారులు గురుస్వామి, హరినాథ్, సురేందర్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ వెంచర్లను తొలగించాలని తహసిల్దార్‌కి వినతి


*మునగాల,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*



సర్వే నెంబర్ 496/3, 496/4 గల అక్రమ వెంచర్లను తొలగించి, సక్రమైన పద్ధతుల్లో వెంచర్లు పెట్టే విధంగా ఏర్పాటు చేయగలరని కోరుతూ కే.జయపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కే.కోటేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు తదితరులు బుధవారం మునగాల మండల తహసిల్దార్, మునగాల గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందించారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం

*కోదాడ రూరల్,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*



పట్టణంలోని తేజ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో బుధవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా కళాశాల సీఈఓ ఎస్ఎస్‌రావు మాట్లాడుతూ.. తెలుగు బాషా తేనెలొలికే తీయనైన మధుర భాష అని, ప్రతి ఒక్కరూ అన్యభాషలు నేర్చుకొన్నప్పటికి మాతృభాషను మర్చిపోవద్దు అని, ప్రభుత్వాలు మాతృబాష పరిరక్షణకు కృషి చేయాలని ఆకాక్షించారు. అమ్మ గోరు ముద్దలోని తీయదనం,, నాన్న లాలనలోని బ్రతుకు పాఠం, గురు జ్ఞాన బోధనలోని క్రియా శీలత తెలుగు అని, తెలుగులోనే మాటడుదాం, తెలుగు విలువలు కాపాడుదాం అన్నారు. ఈ సందర్భంగా కొన్ని అంశాల మీద పూర్తిగా తెలుగులో మాట్లాడిన 5 గురు విద్యార్థులు బి.మౌనిక, ఎస్.శాలిని, కే.మనీషా, మమత, దీపకలతను సీఈఓ ఎస్ఎస్‌రావు అభినందించి బహుమతులు అందజేశారు.

## ఏసీపీని సన్మానించిన రాష్ట్ర కన్వీనర్

*నడిగూడెం,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*

కోదాడ నియోజకవర్గంలోని మునగాల మండలం కలకోవ గ్రామానికి చెందిన అమరగాని కృష్ణయ్య హైద్రాబాద్ ఎల్.బీ.నగర్ ఏసీపీగా పదోన్నతి పొంది బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం నిరుద్యోగ జేసీ రాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ నవీన్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. సన్మానించారు. అమరగాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణయ్య, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ఉచితంగా అందించారని అన్నారు. ఆయన సామాజిక సేవలను కొనసాగించాలని నవీన్‌గౌడ్ ఆకాంక్షించారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



నిత్యం ఉపాధ్యాయులనుండి జ్ఞానార్జన చేసే విద్యార్థినీ విద్యార్థులు తామే స్వయంగా అధికారులుగా, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల వేశధారణలతో స్వయం పరిపాలన చేసి ప్రతినిత్యం అధికారులు, ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యల గురించి, వాటిని నివారించేందుకు తగు సూచనలను, సలహాలను అందజేస్తూ స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ప్రభుత్వ ఉన్న పాఠశాల పానగల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కలెక్టర్ నుండి అటెండర్ వరకు వివిధ హోదాలలో తమను తాము ఎంతో మనోహరంగా పాత్రకు అనుగుణంగా అభినయాన్ని ప్రదర్శించి ప్రతిభను చాటారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూసే అవకాశం తమకు కలిగిందని, తమ ఉపాధ్యాయులు తమ కోసం చేస్తున్న కృషిని కీర్తించారు. అనంతరం పాఠశాల అవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు ప్రవీణ కుమారి మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. విద్యార్థులు తమ తమ పాత్రలను చక్కగా పోషించారని ఆమె ప్రశంసించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని పరిశీలించిన కోఆర్డినేటర్

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాన్ని ఎంజియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి సందర్శించి యునిట్ చేపడుతునన్న కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి శ్రమదానం చేస్తూ వారి యొక్క అనుభవాలను, గ్రామం యొక్క స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను సవాళ్ళుగా స్వీకరించి పరిశోధనలకు పూనుకుని పరిష్కారాలను కనుక్కోవాలని ఆయన సూచించారు. సేవా తత్పరతను అలవర్చుకుని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా॥వగ్గ సైదులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



కుటుంబ కలహాల కారణంగా భార్య పుట్టింటికి వెళ్ళిందని మనస్థాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండలం లోని దాసరిగూడె ం గ్రామం లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలగోని యోగిత్ (26) తన భార్య ప్రవళికతో చిన్న చిన్న కుటుంబ తగాదాలు ఏర్పాడగా ఆమె తన పుట్టింటికి వెళ్ళిపోయింది. ప్రవళిక వెళ్ళిపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన యోగిత్ ఇంట్లో ఉరివేసుకుని మృతి చెందాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై అంతిరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా ప్రారంభమయిన బ్రహ్మోత్సవాలు





నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండలంలోని గోపలాయిపల్లిలో స్వయంభువుగా వెలసిన శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఈ నెల మంగళవారం రోజున ఘనంగా ప్రారంభమయ్యాయి. పాంచారత్ర శాస్త్ర ప్రకారం 10 రోజులపాటు జరుగనున్న ఉత్సవాల ఏర్పాట్లు, ఉత్సవాలలో పాల్గొనేందుకు విచ్చేయు భక్తుల కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డిలు తెలిపారు. ఆదిశేషు పడగ నీడన స్వయంభువుగా వెలసిన స్వామి అందరికీ కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామిని కొలుచుకుంటారు. ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా స్వామి వారి ప్రధానాలయం, కొండపైగల ఇతర ఉపాలయాలు, ఆంజనేయ స్వామి, మూలస్వామిగుట్ట, రామలింగేశ్వర స్వామి ఆలయాలను వివిధ రకాల రంగురంగుల పూలు, విద్యుత దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. ఈ ప్రాంతంలోని అతి పురాతనమైన హరిహర క్షేత్రంగా విరాజిల్లుతున్న దేవస్థానంలో స్వామిని కొలుచుకోడానికి జిల్లా నలుమూలలనుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

**ఉత్సవాలలో భాగంగా జరుగు విశేష పూజలు : –**

ఈ నెల 29 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 22న పరమపదోత్సవం, 23న గరుడముద్ద, 24న స్వామి వారి తిరుకళ్యాణము, 25న గరుడ సేవ, 26న హనుమంత సేవ, 27న రథోత్సవం, 28న చక్రతీర్థం, దోపోత్సవం, 29న ఉద్వాపన, పుష్పయాగం, ఏకాంతసేవలతో ఉత్సవ సమాప్తి జరుగనున్నాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను తిలకించి స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ అనువంశివక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతులు తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తులు ఆర్థిక హార్ధిక సహాయ సహకారాలను అందించాలని కోరారు.





## ముగిసిన చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలు

**కోలాటాలతో గ్రామోత్సవంలో పాల్గొన్న భక్తులు**

**మంగళహారతులతో స్వాగతం పలికిన గ్రామస్తులు**

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త





అత్యంత వైభవంగా ఈ ఫిబ్రవరి 14 నుండి ప్రారంభమయిన చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నిర్వహించిన గ్రామోత్సవంతో ముగిసినవి. సాయంత్రం స్వామి అమ్మవార్లను గజవాహనంపై మేళతాళాలతో, డప్పు చప్పుళ్ళతో, శివసతులు, భక్తుల కోలాటాలతో చెర్వుగట్టు, ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో ఊరేగించారు. అనంతరం అమ్మవారు గట్టు క్రింద ఆలయంలో పున: ప్రవేశించారు. మంగళవారం సాయంత్రం స్వామి అమ్మవార్లకు పుష్పోత్స వము, ఏకాంత సేవల నిర్వహించారు. కార్యక్రమాలలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ మహేంద్రకుమార్, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.నవీన్, ఆలయ ప్రధానార్చకులు పి.రామలింగేశ్వర శర్మ , అధికారులు, ఆలయ సిబ్బంది, అర్చకలు సతీష్‌శర్మ , సురేశ్ శర్మ, షశిధర్ శర్మ, జగన్ శర్మ, తదితర అర్చక బృందం, భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వ హించేందుకు సహకరించిన జిల్లా యంత్రాంగం, ఆలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులకు, అనేక ప్రాంతాలనుండి వచ్చిన భక్తులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.నవీన్ తెలిపారు.

## మాతృభాష మాధుర్యాన్ని ముందు తరాలకు అందించాలి

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 21:



భావ ప్రసరణకు, జ్ఞానార్జనకు మాతృభాషను మించిన సాధన లేదని, ఈమాతృభాష మాధుర్యాన్ని ముందు తరాలకు అందించాలని అనుముల మండలం చింతగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో మాతృభాష కోసం పోరాడి బాషా ప్రేమికులకు నివాళిగా ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ప్రకటించిందన్నారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, యండి. పాషా, పురం వెంకటయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, ఈగల లింగయ్య, శ్రీనివాస్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనం అదుపుతప్పి వృద్ధుడు మృతి

...బార్‌గేట్లను తాకి డ్రైనేజిలో పడిన వృద్ధుడు

మునుగోడు,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:
మోటార్ సైకిల్ (టివిఎస్ ఎక్సెల్) ప్రమాదవశాత్తు అదుపుతప్పి రోడ్డుపై ఏర్పాటు చేసిన బార్‌గేట్లకు తగిలి వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని కమ్మగూడెంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అదే మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన భీమనపల్లి శంకరయ్య(65) అనే వృద్ధుడు మునుగోడులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వివాహ వేడుకలకు హాజరై తిరిగి వస్తుండగా, మండల కేంద్రానికి కూతవేటు దూరంలోనే కమ్మగూడెం పరిసర ప్రాంతంలో రోడ్డుపై ఏర్పాటు చేసిన బార్ గేట్లకు ఆయన ప్రయాణిస్తున్న టివిఎస్ వాహనం తగలడంతో వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న డ్రైనేజిలో పడటంతో స్థానికులు



గమనించి అతడిని పైకి తీసి పోలీసులకు సమాచారం అందించారు. అంబులెన్స్ సహాయంతో మునుగోడు ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడినుండి నేరుగా కామినేని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలిస్తుండగా, మార్గమద్యలో మృతి చెందినట్లు అంబులెన్స్ వైద్యులు తెలిపారు.మృతుని భార్య రాములమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. శంకరయ్య మృతి కొంపల్లి గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.




# రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

..కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు

మునుగోడు,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:
అసెంబ్లీలో గత ప్రభుత్వాలు చేసిన అవినీతి అక్రమ ప్రాజెక్టులపై ప్రజా గొంతుకై ప్రతిపక్షాన్ని నిలదీస్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో ఒక ప్రకటన విడుదల చేశారు. 2023 స్థానిక ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గం నుండి ఘన విజయం సాధించిన నాటినుండి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా తనదైన శైలితో వివిద శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారని అన్నారు. పల్లెల్లో



బెల్టుషాపుల నిర్వహణతో యువత మద్యానికి బానిసలై అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో రోడ్డుపడుతున్నాయని తెలిసి వెంటనే ప్రతి పల్లెలో బెల్టు షాపుల నిర్మూలనకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నారని, నల్లగొండతోపాటు రాష్ట్రవ్యాప్తంగా కోమటిరెడ్డి బ్రదర్స్‌కు పెద్దఎత్తున అభిమానులు ఉన్నారని, రాష్ట్ర అభివృద్ధికొరకు రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

# విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయాలి

...బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనురు వీరారెడ్డి



**చండూరు,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మునుగోడులో జరిగే భువనగరి పార్లమెంటరీ విజయ సంకల్పయాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనురు వీరారెడ్డి అన్నారు. బుధవారం జరిగిన బిజెపి నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈకార్య క్రమంలో మునుగోడు అసెంబ్లీ ఇన్చార్జ్‌దూడల భిక్షం, జిల్లా ఉపాధ్యక్షులు కోమటి వీరేశం,బొడ్డు నాగరాజుగౌడ్, దర్శనం వేణు, జానయ్య, బోడుగు అశోక్, మహేష్, రాజశేఖర్‌రెడ్డి, తడకమళ్ల శ్రీధర్, బోడ ఆంజనేయులు, పందుల సత్యంగౌడ్, ముమ్మడి వెంకటాచారి, పాల్గొన్నారు.

# కుర్మేడు గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

..నాదిరి రమేష్

చింతపల్లి,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:
కుర్మేడు గ్రామ సర్పంచ్‌గా బరిలో తాను ఉండనున్నట్లు నాదిరి రమేష్ బుధవారంఒక ప్రకటనలో తెలిపారు. కురుమ సంఘం దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్‌గా ఉంటూ మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించిన తాను ప్రజలకు సేవ చేయాలని,గ్రామాన్ని అన్ని రకాలుగా అబివృద్ధి పరచాలనే ఉద్దేశంతో రాబోయే సర్పంచ్ ఎన్నికలలో కుంర్మేడు గ్రామ సర్పంచ్‌గా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆశిస్సులతో కాంగ్రెస్ పార్టీ తరుపున సర్పంచ్‌గా పోటీచేసి గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని,దినిదినం కుర్మేడు



గ్రామం ఒక వ్యాపారరంగంలో అభివృద్ధి చెందుతుందని, ఇంకా అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళుతూ గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రం లోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా నిలిచేలా అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామి ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా శ్రేయస్సుకై అనునిత్యం పోరాటం చేస్తుందని ,ఒక్క అవకాశం ఇచ్చి సర్పంచ్‌గా గెలిపిస్తే,అనునిత్యం అందరికి అందుబాటులో ఉంటూ స్థానికంగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసి అందిరి మన్నలను అందుకునేలా పని చేస్తానని,కుర్మేడు గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు.

# బెల్టు షాపుల నిర్మూల కమిటి

చండూరురూరల్,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం బుధవారం ఉడుతలపల్లి,కోటయ్యగూడెం గ్రామాలలో మాజి సర్పంచులు కొరిమి అలివేలు ఓంకారం,మేకల వెంకన్నల ఆధ్వర్యంలో బెల్టు షాపుల నిర్మూల కమిటిలను వేశారు. ఈ కమిటిలో 10మంది మహిళలు,10మంది పురుషులు సభ్యులుగా ఉన్నారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ బెల్టు షాపుల విధులు, బాధ్యతలు, ఆర్థికంగా, ఆరోగ్యంగా జరిగే నష్టాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు కావలి ఆంజనేయులు,మండల కోఆప్షన్ మెంబర్ శుజావుద్దీన్, బంగారిగడ్డ ఎంపిటిసి పల్లె వెంకన్న, మాజి సర్పంచులు అబ్బన బోయిన లింగయ్య, సాపిడి రాములు, భూతరాజు ఆంజనేయులు, మేకల యాదయ్య,ఇరిగి రాజు, కడారి లక్ష్మణ్,మాజి ఉప సర్పంచ్ గంట తులషయ్య, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో గుత్తా అమిత్‌రెడ్డి

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరనగర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలో బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ధనిష్ట సుశీల దంపతులు గుత్తా అమిత్ రెడ్డిని పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుత్తా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా కొండమల్లేపల్లి పట్టణంలో అంగరంగ వైభవంగా నడుస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో అదృష్టకరమన్నారు .బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధి జరిగింద న్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు సాల్వాది ధనిష్ట సుశీల దంపతులు సాల్వాది నాగరాజు, రైతు బంధు మండల మాజీ అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రు నాయక్ ,మాడ్గుల యాదగిరి, రామావత్ తులసిరాం నాయక్, మాజీ ఎంపిటిసి వెంకటేష్ నాయక్, ముడావత్ పాండునాయక్, తోటపల్లి శ్రీను,రమావత్ శివ, కోటేష్ మల్లేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# చెనమోని రాములును సన్మానించిన బిజెపి నాయకులు

చింతపల్లి,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:




అయోధ్య రామమంది నిర్మాణ కరసేవకుడు,బిజెపి నాయకులు చెనమోని రాములును బుధవారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అయోధ్య బాలరాముని దర్శనానికి వెళతూ మార్గమద్యలో చింతపల్లికి వచ్చిన సందర్భంగా ఆయనను బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిర నిర్మాణంకోసం కరసేవకుడిగా వచ్చిన సమయంలో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం వారం రోజులపాటు నిర్భందించారని,ప్రాణాలతో బయడతామని, అయోధ్య రామయ్యను చూస్తామని అనుకోలేదని నాటి రోజులను గుర్తు చేసుకొని భావోధ్వేగానికి గురయ్యారు.నేడు రామయ్య దర్శనానికి వెళతుంటే ఆ బాధలు మరిచి ఆనందంగా ఉందని, బాబ్రి మసీదు కూల్చివేతకు, అయోధ్య రామమందిర నిర్మాణానికి ప్రయత్నించిన మాకు ఈ రోజు ఆయోధ్యలో రాముడిని దర్శించుకునే భాగ్యాన్ని కలిగించిన ప్రధాని నరేంద్రమోడికి దేవరకొండ రామభక్తుల తరుపున ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపిడివోకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి

మునుగోడు,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:
మునుగోడు మండలంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపిడివో కె.పూజను బుధవారం ఎంపిపి కర్నాటి స్వామియాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని కోరారు.మండల అభివృద్ధికి తాను ఎప్పుడూ సహకరిస్తానని,తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలోఎంపివో స్వరూపారాణి, సీనియర్ అసిస్టెంట్ రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## బడుగుల లింగయ్య యాదవ్‌ను చర్చి పండుగకు ఆహ్వానించిన చర్చి పెద్దలు

కేతేపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలం భీమారం గ్రామంలో ఈనెల 23,24 తేదీలలో జరిగే చర్చి పండుగకు ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఎంపి మరియు సూర్యాపేట జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్‌ను చర్చి పెద్దలు ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కేతేపల్లి మండల మాజీ ఎంపిపి బడుగుల శ్రీనివాస్‌యాదవ్, జయరాజు, అనిల్ తదితరులు ఉన్నారు.

## నేడు కొండమల్లేపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

కొండమల్లేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల నిమిత్తం మల్లేపల్లి సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అయ్యే గ్రామాలకు గురువారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, ఇట్టి విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించగలరని ఏఈ దేవోజీ నాయక్ తెలిపారు.

## చిన్నారులే ఉపాధ్యాయులైన వేళ

కట్టంగూర్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త



ప్రాథమిక పాఠశాల అంబేద్కర్‌నగర్ నందు బుధవారం స్థానిక స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారిగా ఊట్కూరి వరుణ్ సాయి, మండల విద్యాధికారిగా మైనం బిందు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఊట్కూరి హరిణిలు వ్యవహరించారు. మరి కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులే ఒక్కరోజు ఉపాధ్యాయులైన వేళ ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులై బోధించిన వేళ వారి తల్లిదండ్రులు సంతోషమును వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ మాజీ చైర్మన్ మేడి శంకర్, ప్రధానోపాధ్యాయురాలు నాయిని ఇందిరాదేవి, ఉపాధ్యాయులు ఎస్.స్వరూపారాణి, యస్.రవికుమార్, ఆర్.భార్గవి, రత్నం వీరమ్మలు పాల్గొన్నారు.

## మహిళ కనుబడుటలేదు

గుర్రంపోడ్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



బొడ్డు కిరణ్ తేనేపల్లి గ్రామం గుర్రంపోడ్ మండలానికి చెందిన వ్యక్తి తన భార్య అయిన బొడ్డు సుభద్ర, భర్త కిరణ్, వయస్సు 32, వృత్తి వ్యవసాయం, స్వగ్రామం తేనేపల్లి నుంచి తేది 1.2.2024 మధ్యాహ్నం సుమారు 1 గంటల తనతో గొడవ పడి ఇంటి నుంచి వెళ్లిపోగా చుట్టుప్రక్కల మరియు బంధువుల ఇండ్లలో వెతికి ఆచూకి లభ్యం కాకపోవడంతో బుధవారం గుర్రంపోడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా ఎస్ఐ శివప్రసాద్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులుగా విడిపోయి... ప్రయోజకులై కలిసి

### సుమారు 50ఏళ్ళ తర్వాత ఒక్కచోట చేరి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:

ఒకటి రెండేళ్ళ తరువాత కలిస్తేనే అమ్మో అంటూ ఆత్మీయ ఆలింగనం చేసుకుంటాం. అదే 50ఏళ్ళ తర్వాత కలిస్తే.. ఆ అనుభూతిని మాటల్లో వర్ణించలేం. అలాంటి అనుభూతికి లోనయ్యారు చిట్యాల మండల గుండ్రాంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 1975 76 విద్యా సంవత్సరంలో ఏడో తరగతి చదువుకున్న విద్యార్థులు హైద్రాబాద్ లోని ఓ రెస్టారెంట్‌లో అదే బ్యాచ్‌కు చెందిన ప్రవాస భారతీయుడు నక్కెర్తి రామావారి ఆధ్వర్యంలో బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతులు తీర్చిదిద్దిన గురువులు దామోదర్‌రెడ్డి, జాతరాజు ఆగయ్య, నారాయణ, వీరారెడ్డి, ప్రతాప్‌రెడ్డిలను శాలువాలు కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. నూతన వస్త్రాలను బహుకరించారు. సుమారు ఐదు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత తోటి మిత్రులను కలుసుకొని ఉబ్బితబ్బిబ్బయ్యారు. అలనాటి మధుర జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.



భవిష్యత్తులో తరచూ కలుసుకోవాలని ఒకరికొకరు చేదోడు వాదోడుగా ఉండామని నిర్ణయించుకున్నారు. సీనియర్ పాత్రికేయులు, పూర్వ విద్యార్థి మిద్దెల మల్లేషం గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రామన్నపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ, ఉమారాణి, గుండూరి మురళి, ఉమ, కాటేపల్లి ఉపేందర్ శర్మ, భీమిడి భూపాల్‌రెడ్డి, పోల్‌రెడ్డి వినోద్‌రెడ్డి, అనుముల కాశయ్య, మంచికంటి రమేష్‌గుప్త, అనంతరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విపంచి ఫౌండేషన్‌కు పుస్తకాలు వితరణ

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల ఏర్పాటే లక్ష్యంగా ఉద్యమిస్తున్న చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్‌కు బుధవారం హైద్రాబాద్ బుక్ ఫెయిర్ ప్రధాన కార్యదర్శి ఆర్.వాసు ఉపాధ్యాక్షులు నారాయణరెడ్డి సుమారు 200 పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక విప్లవం విస్తృతంగా ఉన్న ఈరోజుల్లో పుస్తకాలు చదివే అలవాటు ప్రోత్సహించేందుకు గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు విపంచి ఫౌండేషన్ కృషి చేయడం అభినందనీయమన్నారు. అలాగే శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రంథాలయాల ఏర్పాటుకు పుస్తకాలు విరాళంగా ఇవ్వడం పట్ల బుక్ ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్, హైద్రాబాద్ బుక్‌ఫెయిర్ కమిటీ సభ్యులకు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విపంచి ఫౌండేషన్ ట్రస్టీ అనుముల అక్షయ, బుక్‌ఫెయిర్ ఉపాధ్యక్షులు కోయ చంద్రమోహన్, సంయుక్త కార్యదర్శి డి. శోభన్‌బాబు, కమిటి సభ్యులు బాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచం మాతృభాషా దినోత్సవ వేడుకలు

కట్టంగూర్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్‌లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ మాతృభాష దినోత్సవ సందర్భంగా బాల బాలికల కవి సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఆవరణను ముగ్గులతో తోరణాలతో సుందరంగా అలంకరించారు. బాలబాలికలు సాంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా మండల విద్యాధి కారి మేక నాగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో యంఇఒ మాట్లాడుతూ తల్లి ఒడే బిడ్డకు తొలిబడని. తన తల్లిని ఎవరూ చెప్పకుండానే అమ్మా అని బిడ్డ ఎలా పిలుస్తాడో.. మాతృభాష కూడా అంతే సహజంగా అబ్బుతుందని అప్రయత్నంగా వస్తుందని అమ్మ మాటే మాతృ భాష అని అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కూడా కాపాడుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య మాట్లాడుతూ జీవితంలో ఉన్నతి కోసం ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పు లేదు. అయితే వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసు కోవాలని మాతృభాషను పరిరక్షించుకోవాలి. ఈ కర్తవ్యాన్ని గుర్తుచేసేందుకే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఏటా నిర్వహిస్తున్నారు. అమ్మ ప్రేమలా స్వచ్ఛమైనది మన మాతృభాషఅనితెలుగు మాతృభాష అమృతం కంటే తీయనైనదన్నారు. ఈ కార్యక్రమం తెలుగు ఉపాధ్యాయులు మహమ్మద్ అబ్దుల్ గఫూర్, చిన్ని శ్రీనివాస్,చిన్న చంద్రయ్య, నర్సింహారెడ్డి, రాజేందర్, లోహిత్, యాదగిరి, మేడి శ్రీనివాస్, ఉపాధ్యాయనీయులు సునందా, మేరీ, సూజాత, పద్మావతి, పద్మజా, బి.నీరజా,సునీత,రోహిణి, యాదమ్మ, సిఆర్పీలు పోలగోని రవికుమార్, పోలగోని లింగయ్య పాల్గొన్నారు.

# పలువురి కుటుంబాలకు ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

కట్టంగూర్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త

మండలంలోని పలువురి కుటుంబాలను బుధవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పరామర్శించారు. మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామానికి చెందిన నిమ్మనగోటి పరమేష్ కుమారుడు అనారోగ్యంతో మరణించగా వారి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా దుగినవెల్లి గ్రామానికి చెందిన గుండోజు రాములు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు దుగినవెల్లి గ్రామానికి చెందిన వనం రాంబాబు మాతృమూర్తి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి,మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, సుంకరబోయిన వెంకన్న, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, మిట్టపల్లి శివశంకర్, గద్దపాటి దానయ్య,ఊట్కూరి యాదగిరి, నిమ్మనగోటి లింగస్వామి, గోశిక అంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ వార్త

# దేవరకొండ నియోజకవర్గం అభివృద్దే కాంగ్రెస్ ధ్యేయం...

మండలంలో రవాణ వ్యవస్థ మెరుగు పరిచేందుకు ప్రభుత్వం 60 లక్షలు మంజురు

పిఏపల్లి మండలాన్ని ఆదర్శ మండలంగా మారుస్తా

మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**పెద్దఅడిశర్లపల్లి,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:** దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్దే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు,బుదవారం నాడు ఆయన మండలంలోని పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్బంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికి గజమాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. పిఏపల్లి,గుడిపల్లి మండలంలోని చిల్కమర్రి, బాలాజీనగర్‌తండా, పిఏపల్లి, అంగడిపేట, దుగ్యాల, మేడారం, పడమటితండా, వద్దిపట్ల, నంబాపురం, భీమనపల్లి, కేశంనేనిపల్లి, గుడిపల్లి, గ్రామ పంచాయతీలలో మహాత్మగాంధి జాతీయ ఉపాధిహామి పథకం క్రింద మండలంలో 60 లక్షలు ముంజురైన సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాలోని రహాణ వ్యవస్ద మెరుగు పరిచేందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్ని ఆయన అన్నారు, పిఏపల్లి గ్రామాన్ని అన్నిరంగాలల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా మారుస్తానని ఆయన అన్నారు,కా ంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలల్లో ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేస్తుందని అన్నారు,గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు,ప్రజాప్రతినిధులు,అధికారులు,ప్రజలు భాగస్వామ్యంతో పనిచేసినప్పుడే గ్రామాల అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఫ్లోర్ లీడర్,జడ్పీటీసీ అలుగుబెల్లి శోభరాణిఏవిరెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి,మండల అద్యక్షులు వీరబోయిన ఎల్లయ్యయాదవ్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు బోడియానాయక్,మాజీ ఎంపీపీ తేరా సత్యనారయణరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి సతీష్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ మండల అద్యక్షులు,మాజీ సర్పంచ్ పల్లె సత్యనాయరణరెడ్డి,వెంకట్‌రెడ్డి, మండలంలోని అధికారులు, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ జయంతి కరపత్రాలు ఆవిష్కరణ

మాజీ మంత్రివర్యులు జానారెడ్డి



**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ హిల్ కాలనీ సేవాలాల్ మహారాజ్ ప్రాంగణంలో ఈనెల 25న జరుపనున్న 285వ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి కరపత్రాలు మాజీ మంత్రివర్యులు జానారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ సంత్ సేవాలాల్ ఒక్క బంజారాలకే కాదు అందరినీ ఏకం చేసిన ఘనుడు. సేవాలాల్ మహారాజ్ అహింస వాది, ఒక మూగజీవులను బలి ఇస్తుంటే నన్ను బలి ఇవ్వమన్న వ్యక్తి సేవాలాల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గం అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, గౌరవ అధ్యక్షులు రమావత్ శంకర్‌నాయక్, సక్రునాయక్, పాండునాయక్, మేరావత్ మునినాయక్, చందులాల్, మోహన్ నాయక్, మంగ్తా నాయక్, భీలు నాయక్, సర్దార్ నాయక్, నాగేందర్ నాయక్, సీతారం నాయక్, చంద్రమౌళి నాయక్, హచ్చు నాయక్, బిక్కు నాయక్, చీనా నాయక్, ముని నాయక్, బూర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలు అమలు చేస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా -ఈటెల




**ఆత్మకూరు(ఎం),ఫిబ్రవరి21, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం వందలాది హామీలను ఇచ్చిందని, ఆ హామీలన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తే తాను రాజకీయాల నుండి తప్పుకుంటానని బీజేపీ జాతీయ నాయకుడు ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం విజయసంకల్పయాత్రలో భాగంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కేసిఆర్ మీద ఉన్న వ్యతిరేకతతోనే కాంగ్రెస్ రాష్ట్రంలో గెలిచిందని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల అభిమానం లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రజలను పార్లమెంట్ ఎన్నికల వరకు మభ్యపెట్టాలనే ఆలోచనతోనే ఆరు గ్యారెంటీల పేరుతో ధరఖాస్తులను స్వీకరించి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో మరో 20 సంవత్సరాలు అయినా కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని అన్నారు. కేంద్రం ఇచ్చిన నిదులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్వలాభాల కోసం వాడుకుంటూ ప్రజలకు తప్పుడు సమాచారాలను ఇచ్చిందని ఆరోపించారు. మోడీ చేస్తున్న అబివృద్ధి ప్రజలకు వివరించాలనే లక్ష్యంతోనే విజయసంకల్పయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశాన్ని అగ్రభాగాన నిలిపిన ఘనత ప్రధానమంత్రి మోడీకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు భాష్యం భాస్కర్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పడాల శ్రీనివాస్, మండల బీజేపీ అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, వివిధ గ్రామాల పార్టీ అద్యక్షుడు మహిళా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థలం మీది.. సాగు మాది..

-ఫామ్ ల్యాండ్‌తో అధిక ఆదాయం..

-స్వయం హోమ్స్ చైర్మన్ వి.జంగయ్య



**ఆలేరు,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :** నేడు ఎక్కువగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండి ప్రశాంతంగా జీవించాలని ప్రజలు కోరుకుంటున్నారని, అందుకు స్వయం హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున వెంచర్ ఏర్పాటు చేసామని స్వయం గ్రూప్ ఆఫ్ కంపనీస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వి.జంగయ్య యాదవ్ అన్నారు. ఆలేరు మండలం కేంద్రం కొలనుపాక రెవెన్యూ పరిధిలో ఉన్న స్వయం హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ 8వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అగరువనం సైట్ వెంచర్‌లో స్వయం రిస్టార్ట్స్ అండ్ స్విమ్మింగ్ ఫూల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయం గ్రూప్ ఆఫ్ కంపనీస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వి.జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. వెంచర్ కస్టమర్లకు, ప్రమోటర్లకు స్వయం హోమ్స్ రిసార్ట్స్ ప్రారంభం మంచి విషయమని అన్నారు. హాలీడేస్‌లో, వీకెండ్ రోజులలో రిసార్ట్స్‌ను ఉపయోగించుకోనేలా తీర్చిదిద్దామని వివరించారు. అగరువనంలో అతి తక్కువ ధరలో 30 నెలల సులభ వాయిదా పద్ధతులలో అగ్రశ్రేణి ఫామ్ లాండ్ వెంచర్ ఇదొక్కటే అని, ఆదాయపు కల్పవృక్షం అగరువనమని చెప్పారు. స్థలం కొన్న తరువాత స్థలం మీది, సంపద కూడా మీదేనని, కానీ సాగు మాత్రం మేమే చేస్తామని వివరించారు. ప్రమోటర్లు, కస్టమర్లకు సేవలందిస్తూ ఉండాలని కోరారు.

## జిఎంఆర్ వెంచర్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విఫ్



**తుర్కపల్లి,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :** తుర్కపల్లి మండల కేంద్రంలోని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాడు మధుసూదన్ రెడ్డి ఏర్పాటు చేసిన నూతన జిఎంఆర్ వెంచర్‌ను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదగిరి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌చాడ భాస్కర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ఎలగల రాజయ్య, ధనావత్ భాస్కర్ నాయక్, ఎంపీపీ చీర శ్రీశైలం యాదవ్, ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు అంబటి చెన్న కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లెట్లు లేని వాహనాల నడిపితే కఠిన చర్యలు తప్పవు

-ఎస్ఐ మహేందర్ లాల్



**వలిగొండ,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :** నెంబర్ ప్లేట్లు సరిగ్గా లేని వాహనాలు నడిపినా, మైనర్లు వాహనాలు నడిపినా, ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మహేందర్ లాలా వాహన చోదకులకు సూచించారు. బుధవారం పట్టణంలో వాహనాల తనిఖీకి తన సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహన దృవపత్రాలు, నెంబర్ ప్లేట్లు సరిగ్గా ఉండాలని సూచించారు. అపరిచత వ్యక్తులు తారాసపడిన వెంటనే సమాచారం అందించాలని అన్నారు.

# తొలిమెట్టు ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలి

: మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

విద్యార్థులను, ఉపాధ్యాయులకు అయోమయానికి గురిచేస్తున్న అశాస్త్రీయమైన తొలిమెట్టు ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలని జీవో 317 ద్వారా స్వంత జిల్లాలకు, కుటుంబాలకు దూరమై నష్టపోయిన బాధిత ఉపాధ్యాయులను సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టించి వారిని స్వంత జిల్లాలకు పంపి న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పట్టణంలోని పిఆర్‌టియు టిస్ జిల్లా సంఘ భవన్‌లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు నకిరేకల్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కోదాటి రాములు పిఆర్‌టియు టిఎస్ సంఘంలో చేరిన సందర్భంగా సంఘ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగిపోయిన ఉపాధ్యాయులు పదోన్నతులు, బదిలీలు వేసవిసెలవుల్లో



నిర్వహించడానికి, పెండింగ్‌లో ఉన్న బిల్లులను క్లియర్ చేయడానికి కూడా సంఘపక్షాన ప్రాతినిధ్యం చేసినట్లు తెలిపారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కోదాటి రాములు మాట్లాడుతూ పిఆర్‌టియు టిఎస్ వంటి పెద్ద సంఘంలో చేరడం తనకు ఎంతో సంతోషం కలిగించిందని సంఘం బలోపేతానికి తనవంతు కృషి తప్పక చేస్తానని అన్నారు. పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు డివిఎస్ ఫణికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాళం నారాయణరెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చామల చంద్రశేఖర్, అంబటి అంజయ్య, బండ రమేష్‌రెడ్డి, యుగంధర్‌చారి, ఎడ్ల బిక్షం, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, రాష్ట్ర బాధ్యులు సిలిగిరెడ్డి రామకృష్ణారెడ్డి, లగిశెట్టి సత్య నారాయణ, బోయినపల్లి రమేష్ బాబు, సోమారపు రాములు, అయిటి పాముల యాదగిరి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తరాల పరమేష్ యాదవ్, గుర్రంపోడ్ మండల అధ్యక్షప్రధాన కార్య దర్శులు మేకల అన్నెపురెడ్డి, నాంపల్లి శ్రవణ్‌కుమార్, నకిరేకల్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కడారు అనిత, కందాల చంద్రారెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, కసిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మారుపాక నర్సయ్య, వంటల ఆనంద్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

## నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ రమేష్

బీబీనగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



జుగ్రామాల్లో జరుగుతున్న నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని బీబీనగర్ ఎస్ఐ రమేష్ అన్నారు. మండలంలోని రహీంఖాన్‌గూడ గ్రామంలోని చౌరస్తాలో మంగళవారం గ్రామ యువకులకు నేర నియంత్రణ పట్ల అవగాహణ కల్పించడంతో పాటు గ్రామంలోని యువత గ్రామంలో ఎలాంటి దొంగతనాలు, దోపిడీలు జరుగకుండా పోలీసుల సహకారంతో పహారా తిరుగుతూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామాల్లో ఎవ్వరైనా రాత్రి వేళల్లో కొత్త వ్యక్తులు సంచారాన్ని గమనిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

## మాతృభాష అభివృద్ధికి అందరు పాటుపడాలి

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

మాతృభాషను ప్రతి ఒక్కరు గౌరవించాలని భాష అభివృద్ధి కోసం పాటుపడాలని కవి గాయకుడు అద్దంకి లక్ష్మయ్య అన్నారు. అంతే కాకుండా ప్రతి విద్యార్థి భాషపట్ల అభిమానం కలిగి ఉన్నప్పుడే వారు అన్ని విషయాలలో రాణించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో సాహిత్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కవి, గాయకుడు అద్దంకి లక్ష్మయ్య మాట్లాడుతూ భాష అబివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ ప్రపంచంలో అనేక భాషలు ఉన్నాయని ఎవరి భాష వారికి



ఇష్టమైనదని, తెలుగు భాష మనకు ఎంతో మధురమైనదో ఇతరుల మాతృభాషలను గౌరవించాలని అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ మునీర్, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అధ్యాపకులు ఎన్.దేవేందర్‌రెడ్డి, జి. గోవర్ధన్‌గిరి, డాక్టర్ టి. సైదులు, ఎస్. ప్రభాకర్, బి. రమ్య, డి. అంజయ్య, గ్రంథపాలకులు డాక్టర్ ఆనందం దుర్గా ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సంస్థాన్‌నారాయణపురం నూతన ఎస్‌గా జగన్

సంస్థాన్‌నారాయణపురం. ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా జగన్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసుకలు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించడమే తమ లక్ష్యం : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే తమ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 17వ వార్డు రత్నానగర్‌లోని రోజ్‌బర్డ్స్ స్కూల్ పక్కన నూతనంగా వేసిన బోరును ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, స్థానిక కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కాలనీ వాసులు డొంకల యాదగిరి, జాఫర్, ఖాదర్, గనిమియా తదితరులున్నారు.

## శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా బొబ్బిళ్ల మురళి

చౌటుప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



చౌటుప్పల్ శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ చైర్మన్‌గా బొబ్బిళ్ల మురళి నియమితులయ్యారు. ఈ మేరకు మండలంలోని పలు ఆలయాలకు పాలకవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ నియామక పత్రాలను జారీ చేయగా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి ఆయా ఆలయాల చైర్మన్లు, పాలకవర్గ సభ్యులకు బుధవారం అందజేశారు. చౌటుప్పల్ రామాలయ కమిటీ సభ్యులుగా కాంశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం , పోలోజు శ్రీలత, తూర్పాటి నర్సిహాలు నియమితులయ్యారు. తమ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులకు మురళి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా లింగోజిగూడెంలోని శివ మహాదేవ ఆలయ కమిటీ చైర్మన్‌గా బంమీది ఎల్లయ్య, సభ్యులుగా బాతరాజు యాదయ్య, మందోరి నరేస్, జోసి అన్నపూర్ణ, జాత రాజు, స్వామిలు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిలుకూరి ప్రబాకర్‌రెడ్డి, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, పబ్బు రాజుగౌడ్, ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులు, మొగుదాల రమేష్‌గౌడ్, అంతటి బాలరాజు, తిగుళ్ల చంద్రయ్య, వెంకన్న, ఊదరి నర్సింహా, ఎర్రగోని లింగస్వామి, చింతల సాయిలు, కళ్లెం దయాకర్‌రెడ్డి, శ్రీకాంత్, ఆవుల ఏసు, చింతల వెంకట్‌రెడ్డి, బండమీది వెంకటేశం, శామకూర యాదయ్య, మాదని గోపాల్, రావుల స్వామి, ఎజాజ్ తదితరులున్నారు.

## సోమనాధేశ్వర వజ్ర లింగ దివ్య స్వర్ణిమ రథోత్స వేడుకలు

బీబీనగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పరమాత్ముని దివ్య అవతారణ కర్తవ్యాములను ప్రజలకు వివరించేందుకు మండలంలోని మహదేవపురం గ్రామంలో గల రాజయోగ మెడిటేషన్ సెంటర్ బ్రహ్మకుమారీస్ సైలెంట్ రిట్రిట్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోమనాధేశ్వర వజ్ర లింగ దర్శనం దివ్య స్వర్ణిమ రథంను బుధవారం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, బ్రహ్మకుమారీస్ దీదీ లు ప్రారంభించారు. వజ్ర లింగ దర్శనం దివ్య స్వర్ణిమ రథం మహదేవపురం, కొండమడుగు, రాయరావుపేట, నెమరుగొమ్ముల, జమీలాపేట తదితర గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. ఈ రథయా ంరత మహాశివరాత్రి సందర్భంగా ప్రారంభించినట్లు సైలెంట్ రిట్రిట్ సెంటర్ నిర్వాహకులు తెలిపారు. పరమ శివుడి సందేశాన్ని అందరికి తెలియజేయాలన్నదే ముఖ్య ఉద్దేశమన్నారు. దివ్య స్వర్ణ వ్రతం ఐదు సం.రాల నుంచి 6 వేల గ్రామాల్లో లక్షలాది మంది భక్తులకు భగవంతుని సందేశం, రాజయోగము అనగా మానవుడు సంపూర్ణ సుఖం, శాంతి ఆనందమయ జీవితంలో ఎలా జీవించాలని తెలియజేస్తూ ఇప్పుడు మన ఈ ప్రాంతంలోకి విచ్చేసింది. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, మధుసూదన్, కార్తీక్, జయశంకర్, సునిత, రవ్య, శైనాజ్, రమ్య, బ్రహ్మకుమారీ గీత, స్వర్ణలత తదితరులున్నారు.



## నందికొండ మున్సిపాలిటీలో జరుగుతున్న పనులను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీకి నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ కాలనీలో జరుగుతున్న పనులను బుదవారం పరిశీలించి పనులు పురోగతిని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కార్మిక సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలించారు. వీరి వెంట మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



# సకాలంలో రేషన్ బియ్యం పంపిణీ చేయాలి

## జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*

రేషన్‌కార్డుదారులకు సకాలంలో రేషన్ బియ్యం ఇవ్వాలని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వెంకటేశ్వర్లు అదేశించారు. బుధవారం మిర్యాలగూడలోని బియ్యం గోదాములను సివిల్ సప్లయ్ డిఎం నాగేశ్వర్‌రావుతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రతినెలా 29నాటికి అన్ని రేషన్ దుకాణాలలో రేషన్ బియ్యం చేరాలన్నారు. రేషన్ డీలర్లు కార్డుదారుల నుండి బియ్యం కొనుగోలు చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్‌కార్డుదారులు డీలర్‌కు బియ్యం అమ్ముకోవద్దని సూచించారు. గతంలో ప్రతినెల 5వ తేదిన రేషన్‌షాపులు తెరిచి బియ్యం ఇచ్చేవారని అలా కాకుండా మార్చి నెల నుండి ఒకటో తేది నుండి రేషన్‌షాపులు తెరిచి బియ్యం ఇవ్వాలన్నారు. డీలర్లు సమయపాలన పాటించాలని, రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్‌సప్లయ్ అర్ఐ సురేందర్‌సింగ్, గోదాం ఇంచార్జి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలి: ఎంపిడిఓ శేషగిరిశర్మ

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ వేసవి ఎండల దృష్ట్యా నీటి వృదా అరికట్టి నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వననర్సరీల్లో మొక్కలకు సరిపడా నీరు అందించడంతో పాటు వోచర్‌లను పెట్టి మొక్కలను సంరక్షించాలన్నారు. గ్రామాల్లో ప్రతి రోజు పారిశుద్ధ్య చర్యలు చేపట్టి ఫోటోలను అప్లోడ్ చేయాల్సిందిగా సిబ్బందిని అదేశించారు. ఎప్పటికప్పుడు జనన మరణాలను నమోదు చేయాలన్నారు.



ఈ సమావేశంలో ఎంపిఓ వీరారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవానికి ఆహ్వాన పత్రిక అందజేత

*రాజాపేట,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను బుధవారం రాజాపేట పట్టణ కేంద్రంలో రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉప్పల రమేష్‌కు రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అందజేశారు. ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ.. ఈనెల 25న రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలను ఆహ్వాన పత్రికను రాజాపేట మండల ఆర్యవైశ్య అధ్యక్షులు ఉప్పల రమేష్‌కు అందజేసి, అనంతర రాజాపేట మండల ఆర్యవైశ్య నాయకులకు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు.

## ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని సన్మానించిన రాజాపేట బీజేపీ

*రాజాపేట,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*

రాజాపేట మండల బీజేపీ నాయకులు బుధవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. యాదగిరిగుట్టలో జరిగిన బీజేపీ సమావేశం అనంతరం ఆయనను చేనేత శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, రాజాపేట పాల సొసైటీ చైర్మన్ గాండ్ల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## భవిత సెంటర్‌ను విజిట్ చేసిన పెసరు లింగారెడ్డి

*రాజాపేట,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*

రాజాపేట మండల కేంద్రంలోని భవిత సెంటర్‌ను ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ యాదాద్రి జిల్లా కోఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివరాలను భవితా సెంటర్ నిర్వాహనను అడిగి తెలుసుకుని ఐఈఆర్‌టి సంధ్యారాణిని, కుందార సత్యంలను అభినందించారు. అంతకుముందు బేగంపేట సెంటర్‌ను కూడా లింగారెడ్డి సందర్శించారు.

## శ్రీ సత్యసాయి సేవా సంస్థలచే వ్యాసరచన పోటీలు

*రాజాపేట,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*



శ్రీ సత్య సాయి సేవ సంస్థల తెలంగాణ విభాగంచే రాష్ట్ర వ్యాప్తంగా కాలము వృధా చేసిన జీవితం వృధా అనే అంశంపై నిర్వహింపబడిన వ్యాసరచన పోటీలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బుధవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజాపేట, నెమిల సమితీ సభ్యులు ప్రవీణ్, బాలకిషన్, సాయిబం సహ సాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అంతకుముందు శ్రీ సత్యసాయి బాబాకు ప్రత్యేక పూజలు మంగళహారతి భజన కార్యక్రమం నిర్వహించారు.

## విజయ సంకల్ప యాత్రకు బయలుదేరిన రాజాపేట 99వ బూత్ ప్రజలు

*రాజాపేట,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*

రాజాపేట మండల కేంద్రంలోని 99 బూతు ప్రజలు బీజేపీ విజయ సంకల్ప యాత్రకు ప్రత్యేక వాహనంలో బయలుదేరారు. బుధవారం వారు ఆలేరుకు బయలుదేరిన సందర్భంగా మాట్లాడారు. ప్రజలు మోడీ విధానాలకు ప్రత్యేక ఆకర్షితులై పార్టీలకతీతంగా మోడీ నాయకత్వాన్ని మూడోసారి కూడా కోరుకుంటున్నారని, ప్రజా సంక్షేమం అభివృద్ధి శాంతి కోసం మోడీ నాయకత్వం దేశానికి అవసరమని బిర్రు సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు కూడా అధిక స్ఖంఖ్యలో పాల్గొన్నారు.




## నియోజకవర్గం అధ్యక్షులుగా శ్రీనివాస్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర కళావేదిక మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులుగా రెమడాల శ్రీనివాస్ నియమితులయ్యారు. మిరా ్యలగూడ మండలం తుంగపాడ్ గ్రావ ూనికి చెందిన ప్రజాకళాకారుడు శ్రీనివాస్ మాట్లాడుతూ పేద కళాకారుల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు పందిరి సైదులులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముల్కలపల్లి-గొల్లగూడెం రోడ్డును పరిశీలించిన ప్రభుత్వ విఫ్ బీర్ల

*తుర్కపల్లి,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*



తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామం నుండి గొల్లగూడెం రోడ్డును ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముల్కలపల్లి నుండి గొల్లగూడెం వరకు ఉన్న లింకు రోడ్డు వెంటనే ప్రారంభించాలని గుత్తేదారుడితో, స్థానిక నాయకులతో, ప్రజలతో మాట్లాడారు. 3.8కిలో మీటర్ల రోడ్డును పరిశీలించి పనులు ప్రారంభించాలని, పనులు నాణ్యతతో చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

*భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*



భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని 37 మంది లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి పథకం ప్రతి ఆడబిడ్డకి ఒక వరం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు కూడా కాలేదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. పేదవారికి అండగా నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహాసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపూలు విజయలక్ష్మి శ్రీనివాస్, జడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సమ్మక్క సారలమ్మ జాతర

**.భారీగా బోనాలు ఎత్తిన మహిళలు**
**మినీ జాతరకు పోటెత్తిన గిరిజన భక్తులు,మహిళలు**
**నిలువెత్తు బంగారం(బెల్లం)తూకాన్ని ప్రారంభించిన చైర్మన్**
**నాగేంద్రునివద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు**



పెన్‌పహాడ్,21ఫిబ్రవరి,ప్రభాతవార్త: మండలంలోని గాజుల మల్కాపురం గ్రామ శివారులో కొండలమద్య కొలువుదీరిన కొంగు బంగారం, గిరిజనుల ఆరాధ్య వన దేవతలైన సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం ఘనంగా ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు,గిరిజన గ్రామాలైన చిన్నగారెకుంట తండా,మోరకుంట తండా గ్రామాలకు చెందిన మహిళలకు డిజెల మద్య బాజా భజంత్రీలతో,డప్పు వాయిద్యాలతో భారీగా బోనాలు ఎత్తారు. పురవీధులగుండా ఈ బోనాలు ఆలయాన్ని చేరుకున్నాయి.సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణం భక్తులతో పోటెత్తింది. కాగామొక్కుబడులలో భాగంగా నిలువెత్తు బంగారం చెల్లించే భక్తుల తూక బంగారాన్ని చైర్మన్ నాతాల వెంకటరెడ్డి ,మాజి సర్పంచ్ బండి ధనమ్మ రామకృష్ణారెడ్డిలు ప్రారంభించారు. ఆలయం వద్ద వెలసిన నాగేంద్రునికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాగా భక్తులు క్యూలైన్‌లో నిలబడి బోనాలు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద తినుబండారాల షాపులు, వ్యాపార వాణిజ్య సముదాయాలు వెలిశాయి.నేడు రెండు రాష్ట్రాల స్థాయి డాన్స్ బేబి డాన్స్,మహిళ కోలాటాల పోటీలను ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటి నిర్వాహకులు తెలిపారు.సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా గ్రామానికి విచ్చేసిన బంధుమిత్రుల రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది.ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి వెంకన్న,మాజి సర్పంచులు కుందూరి ప్రభాకర్‌రెడ్డి,దొంతగాని గోపయ్య,బండి రవీందర్ రెడ్డి, గుత్తికొండ రాంరెడ్డి,కుందూరి వెంకట్‌రెడ్డి,బొల్లికొండ వీరాస్వామి,దేవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, శొంఠి అంజయ్య, నల్లగొండ మురళి, బచ్చుకూరి జానయ్య,వరకాల అంజయ్య,బెల్లంకొండ శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.



## బాలునాయక్ మృతి పార్టీకి తీరని లోటు

మఠంపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

సిపిఎం పార్టీ గ్రామశాఖ సభ్యుడు భూక్యా బాలునాయక్ మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు సయ్యద్ రహీమియా అన్నారు. బుధవారం తెల్లవారుజామున భూక్య బాలునాయక్ గుండెపోటుతో మృతి చెందటంతో ఆయన భౌతికకాయం మీద ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలునాయక్ పార్టీకి ఎనలేని సేవలు చేశాడని ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటని, ఆ యన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట మండల కమిటి సభ్యుడు పొడిశెట్టి రాము, పొదిల రవితదితరులున్నారు.



## ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా సరిదిద్దాలి

### - ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ జాబితాలో ఉన్న లోటుపాట్లు, తప్పులు సరిచేసి జాబితా సిద్ధం చేయాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఓట్ల నమోదు కోసం మార్చి 11 వరకు అవకాశం ఉందని, అర్హులైన డిగ్రీపూర్తి చేసిన యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ముఖ్యంగా ఓటర్ జాబితా రూపొందించే బిఎల్‌వోలు చనిపోయిన ఓటర్ల జాబితా తయారు చేసి సంబంధిత గ్రామపంచాయితీ లేదా మున్సిపాల్టీ నుంచి మరణ ధృవీకరణపత్రం తీసుకొని అలాంటి ఓట్లను నిబంధనలకు అనుగుణంగా తొలగించాలని అన్నారు. ఓటర్ల జాబితాలపై రాష్ట్ర ఎన్నికల కమీషన్ నుంచి వచ్చిన అభ్యంతరాలపై సంబంధిత అధికారులు ఓటర్ల జాబితాను పరిశీలించి సరిచేయాలని సూచించారు.రాజకీయ పార్టీల నాయకులు డ్రాఫ్ట్ ఓటర్ల లిస్ట్‌ను బిఎల్‌వోల వద్ద సరిచూసి తప్పులుంటే సూచనలు చేసి ఓటర్ నమోదుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డిపివో కె.నారాయణ, తహసిల్దార్ నాగార్జునరెడ్డి, డిప్యూటి తహసిల్దార్ కమలాకర్, సీనియర్ అసిస్టెంట్ ఆర్.ప్రవీణ్, పార్టీల నాయకులు చంద్రమౌళి, కొమ్ముగాని వెంకటేశ్వర్లు, అంజనపల్లి రవి, చిలక కిశోర్‌కుమార్, కె.నర్సింహారావు, అంబళ్ల నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలకు స్థలం కేటాయించాలి

### - ఆర్డీవోకు వినతిపత్రంలో కోరిన నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి లేదా పెదవీడు రెవిన్యూ పరిధిలో సిమెంట్ పరి శ్రమల సహకారంతో నిర్మించనున్న ప్రభుత్వ వైద్యశాలకుప్రభుత్వభూమి 5 ఎకరాలు కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు బుధవారం హుజూర్‌నగర్ ఆర్డీవోకు వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటి చైర్మన్‌సాముల శివారెడ్డి మాట్లాడుతూ మఠంపల్లి మండలంలో ప్రభుత్వ వైద్యశాల నిర్మించేందుకు సిమెంట్ పరిశ్రమలు ముందుకు వచ్చాయని ఆస్పత్రి నిర్మాణం కోసం 5 ఎకరాల భూమి ఇస్తే ఆస్పత్రి నిర్మించడం జరుగుతుందని దీని వల్ల మండలంలోని పేద గిరిజనులకు, ఇతర వెనుకబడిన వర్గాలకు వైద్య సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగసాని యల్లారెడ్డి, కరీం, చిలక కిశోర్, ఆదినారాయణ, శ్రీనివాస్, రవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

పెన్‌పహాడ్,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎనీమియా ముక్త్ భారత్‌లో భాగంగా ఆర్‌బిఎస్‌కె బృందం 8,9,10వ తరగతి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్యం,పరిశుభ్రత తదితర విషయాలపై తగు సూచనలు,సలహాలు తెలియజేశారు. విద్యార్థులకు వైద్యపరీక్ష నిర్వహించిన ఉచితంగా మందులు అందించిన ఆర్‌బిఎస్‌కె టీం బృందాన్ని మండల విద్యాధికారి నకిరేకంటి రవి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె టీం డాక్టర్ కె.పార్వతి, ఫార్మసిస్ట్ అనూష,ఏఎన్‌ఎం స్వప్న,పాఠశాల ఉపాధ్యాయులు జమాల్ షరీఫ్,ఉపేందర్, రఫియా, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:



చేతి వృత్తులవారి శిక్షణ చేయూత నిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారిణి,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్.శశికళ అన్నారు.మండలంలోని మాటూరు గ్రామంలో నిర్వహించిన విశ్వకర్మ లబ్ధిదారుల క్యాంపు అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ గుర్తించిన 18 రకాల చేతివృత్తులవారికి ప్రభుత్వం అవసరమైన శిక్షణతోపాటు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీతో తిరిగి చెల్లించే ప్రాతిపదికన రుణ సౌకర్యం కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ధానావత్ వెంకటేశ్వర్లు,లబ్దిదారులు,తదితరులు ఉన్నారు.

## సిపిఎం మండల కమిటిఆధ్వర్యంలోపరామర్శ

మోతె,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:

సంక్షేమ బాలికల గురుకుల హాస్టల్ విద్యార్థిని ఇరుగు అస్మిత మృతిపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండల పరిధిలోని బురకచర్ల గ్రామంలో అస్మిత కుటుంబ సభ్యులను సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరుగు అస్మిత మరణించడం చాలా బాధాకరమని, గురుకుల పాఠశాల విద్యార్థినిల మరణాలపై సమగ్ర విచారణ జరిపి, వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.ఆయన వెంట సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి,మండల కమిటి సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, కొండ రాములు,నాగం మల్లయ్య, మహిళా సంఘం నాయకురాలు మట్టిపల్లి నీలిమ, తదితరులు ఉన్నారు.

# దేశ భవిష్యత్ కోసం మోడీని గెలిపిద్దాం

*ఆలేరు,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*

మన పిల్లల కోసం, దేశం కోసం, దేశ భవిష్యత్ కోసం మరోసారి మోడీని గెలిపిద్దామని బీజేపీ పార్టీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బీజేపీ మాజీ మంత్రి, ప్రచార కమిటీ అధ్యక్షులు ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. బుధవారం ఆలేరు పట్టణ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అధ్యక్షతన బీజేపీ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా స్థానిక దుర్గామాత ఆలయం నుండి వివేకానంద సచ్ వరకు వారి బీజేపీ శ్రేనులతో బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు తెలంగాణకు సంబంధించినవి కావని, దేశానికి సంబంధించిన ఎన్నికలు అని, ప్రజలంతా నరేంద్ర మోడీని ఆశీర్వదించాలని అన్నారు. మన పిల్లలకోసం, దేశం కోసం, దేశ భవిష్యత్తు కోసం మోడీని ఎన్నుకోవాలని కోరారు. తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చిందని వారు మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటు వేసి పార్లమెంట్ సభ్యున్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు



బూర నరసయ్య గౌడ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, దాసరి మల్లేశం, పడాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, మండల అధ్యక్షులు దుసరి రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు నిండు మనసుతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మరోసారి ఆశీర్వదించండి

## -మాజీ మంత్రి ఈటల రాజేందర్

## -మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

*మోటకొండూర్,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*

భారతీయ జనతా పార్టీ ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా భారతీయ జనతా పార్టీ మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బుధవారం మండల కేంద్రంలోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలకు సేవ చేసే సేవకుడిని మాత్రమే అని, యజమాని మాత్రం కాదని అంటారని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో మోటకొండూర్ మండల ప్రజలు మరోసారి నరేంద్ర మోడీని ఆశీర్వదించాలని అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 140 కోట్ల మంది ప్రజలకు వ్యాక్సిన్, మందులు సరఫరా చేసి బ్రతుకుపై బరోస కల్పించడమే కాక ఇతర దేశాలకు వ్యాక్సిన్ పంపించి ప్రజల ప్రాణాలను కాపాడమని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు పడాల శ్రీనివాస్, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పీసరి తిరుమల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జోరుక ఎల్లేష్, భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు అనంతుల పాండురంగారెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల నిర్మాణ దాత పైళ్ల మల్లారెడ్డి-సాధన సేవలు అభినందనీయం

## -ఎమ్మెల్యే కుంభం

*వలిగొండ,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*

వలిగొండ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర(ప్రభుత్వ) జూనియర్ కళాశాల నిర్మాణ దాత పైళ్ల మల్లారెడ్డి-సాధనల సేవలు అభినందనీయమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కళాశాల వార్షికోత్సవం, ఫేర్వెల్ పార్టీకి ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొని, మాట్లాడుతూ.. ఈ కళాశాల అనుమతులను వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నేను ఆయనతో మాట్లాడి అనుమతులు తీసుకురావడం జరిగిందని, అనుమతులు రావడం, కలాశాల నిర్మాణానికి సుంకిశాల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ముందుకు రావడంతో మనకు ఈ కళాశాల దక్కిందని అన్నారు. మల్లారెడ్డి-సాధన కళాశాలనే కాకుండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కూడా నిర్మించాడని అన్నారు. కళాశాల నిర్మించి 19 సంవత్సరాలు అయిందని, ఈ 19 సంవత్సరాలలో ఎంతోమంది డాక్టర్లు, ఇంజనీర్లు, కృపనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి




రమేష్ రాజు, జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమ బాల నర్సింహ, ఎంపీటీసీలు కుందారపు యశోద, పల్లెర్ల భాగ్యమ్మ, ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్, అధ్యాపకులు వై.విక్రమ్‌బాబు, సోమశేఖర్, విజయ్‌కుమార్, వెంకటాచారి, మురళి, బిక్షం, సైదా, స్వప్న, పహీమ్, శ్యామల, మృదుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ గోడ పత్రికను ఆశిష్కరించిన ఎమ్మెల్యే కుంభం

*వలిగొండ,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో 1962లో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయగా 60 వసంతాలు పూర్తి చేసుకున్నా సందర్భంగా అదే పాఠశాలలో చదివిన విద్యార్థులే నేడు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా, స్థానిక ప్రజాప్రతినిధులుగా ఉన్నత స్థానంలో ఉండడంతో 60 వసంతాల వార్షికోత్సవాన్ని ఈనెల 24న నిర్వహించ తలపెట్టిన వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ పాఠశాల నిర్మాణానికి మొట్టమొదట స్థలాన్ని మా కుటుంబ సభ్యులే ఇచ్చారని అన్నారు. వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి మౌళిక వసతుల కల్పనకు తన వంతు సహాయం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్, ఉపాధ్యాయులు గులాం



జిలాని, శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# యాద్రాద్రి భువనగిరి వార్త

# కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్

*ఆలేరు,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*



కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్తు అని ప్రముఖ విద్యావేత్త, జర్నలిస్ట్ డాక్టర్ తిరునగిరి శ్రీనివాస్, నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్‌లు అన్నారు. బుధవారం స్థానిక పద్మావతి గార్డెన్‌లో విఆర్ జూనియర్ కళాశాలలో జరిగిన వీడ్కోలు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై, మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. అనంతరం చిక్క ప్రభాకర్ ప్రణాళికతో చదివితే పరీక్షల్లో ప్రతిభ కనబరిచవచ్చుని, క్రమశిక్షణతో మెలిగి గొప్ప స్థాయిలో నిలవాలని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కటకం వెంకట రామయ్య, జనం టివి జర్నలిస్ట్ దాసి శంకర్, ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప, వైస్ ప్రిన్సిపాల్ ఉప్పలి రాజు, అధ్యాపకులు పరుషరాములు, మానస, భాస్కర్, మధుసూదన్, వీరాచారి, సునంద, కమలాకర్, కృష్ణ, ఉప్పాచారీ, రమేష్, జ్యోతి, ఇందిర, సింధు తదితరులు పాల్గొన్నారు.

# కొలనుపాకలో ప్రారంభమైన సమ్మక్క సారక్క జాతర

*ఆలేరు,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*



ఆలేరు మండల కేంద్రం, కొలనుపాక గ్రామంలో సమ్మక్క సారక్క వెంచర్‌లో అంగరంగ వైభవంగా సమ్మక్క సారక్క ప్రారంభమైంది. జాతర బుధవారం సమ్మక్క సారక్క నిర్వాహకలు సబితా రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. ప్రతి ఏటా సమ్మక్క సారక్క వెంచర్‌లో జాతరను నిర్వహిస్తున్నామని తెలిపారు. బుధవారం గద్దెలపైకి సమ్మక్కను తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ గిరిజన జాతర 21, 22, 23, 24 తేదీల్లో గద్దెలపైకి సమ్మక్క, సారక్క, పడిగిద్ద రాజు, గిరిజన దేవతలు గద్దెల పైకి రావడం జరుగుతుందని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుండే ప్రతి ఏటా వేలకొద్ది భక్తులు అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారని ఆమె తెలిపారు. వచ్చే భక్తులకు ఇక్కడ భోజన సదుపాయాలు కూడా కల్పించడం జరిగిందని తెలిపారు. కోరిక కోరికలను తీర్చే వనదేవతలని తెలిపారు.

# యాదాద్రి మేడారంకు జెల్ల పరమేష్ విరాళం

*రాజాపేట,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :*

రాజాపేట మండలం చల్లూరు గ్రామ పరిధిలోని యాదాద్రి మేడారం జాతర కోసం తనవంతు బాధ్యతగా సామాజికవేత్త బేగంపేట గ్రామానికి చెందిన జెల్ల పరమేష్ గౌడ్ రూ.11,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.



# సాంప్రదాయరీతిలో నమ్మాళ్వారుల సేవ

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

హుజూర్‌నగర్‌లోని వేణుగోపాల సీతారామచంద్రస్వామివారి దేవాలయంలో అధ్యయనోత్సవాలలో భాగంగాబుధవారం ఆళ్వారుల సేవ జరిగింది. వేకువజామున సుప్రభాతసేవతో ప్రారంభించి తిరుప్పావై సేవాకాలం జరిపారు. శ్రీ సీతారామచంద్రస్వామివారి ఉత్సవమూర్తులను పట్టువ స్త్రాలతో అలంకరించారు. అధ్యయనోత్స వాలు నిర్వహించే ఆళ్వారులను తులసిమాలలతో అలంకరించి భద్రపీఠంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు జరిపారు. ఆళ్వారుల పల్లకీసేవ ముందు అర్చకబృం దం, రుత్విక్కులు, ఆయుర ప్రబంధ, చతుర్వేద, భగవత్ విషయాలు గీతారామాయణం, భాగవత, విష్ణుసహస్రనామ పారాయణ వేదపఠనం జరిపారు. మంగళ వాయిద్యాల నడుమ పల్లకీసేవ నేత్రపర్వంగా సాగింది. ప్రధాన అధ్యాపకులు శ్రీమాన్ బదరీనారాయణచార్యులు ఆలపించిన పల్లాండు పల్లాండు కీర్తన భక్తులను ర ంజింపజేసింది. ఈ కార్య క్రమంలో దేవాలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, స్థానాచార్యులు దామోదరాచార్యులు,



అర్చకులు నర్సింహాచార్యులు, భాస్కరాచార్యులు, మహిళ భక్తులు పాల్గొన్నారు.




## డిగ్రీ కళాశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త




హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హుజూర్‌నగర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, యూనిట్ 2, మరియు రెడ్ రిబ్బన్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగేందర్, డాక్టర్ మంగ, మెడికల్ సిబ్బంది ద్వారా కళాశాల విద్యార్థులకు హెల్త్ చెకప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రక్తం లో హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.భీమార్జున్‌రెడ్డి, మరియు ఎన్ఎస్ఎస్ పివోలు డాక్టర్ నాగేష్, ఎస్.శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్పాహారంతో ఉత్తమ ఫలితాలు

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు లయన్స్‌క్లబ్, దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్న అలా ్పహారంతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చుని లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ యడవెల్లి సత్యనారాయణరెడ్డి, అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని సోమవరం, పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతలు రాచకొండ శబరీనాథ్, పొలగాని సీతారాములు సహకారంతో ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమాన్ని బుధ వారం ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించడం, పేద పిల్లలకు సౌకర్యం కల్పించడం వలన విద్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. అల్పాహార కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించడం వలన మంచి ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.




దాతల సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వలన పేద పిల్లలకు చేయూతనిస్తుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి జిలకర రామ స్వామి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆర్.శ్రీనివాస్, ఎల్.శ్రీనివాస్, రాఘువరెడ్డి, యాదయ్య, క్లబ్ సభ్యులు గంట రంగారెడ్డి పాల్గొన్నారు.

# అర్చకుల వేతనాలు విడుదలపట్ల హర్షం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ధూప దీప నైవేద్య అర్చకుల పెండింగ్ వేతనములు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేయడం పట్ల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నంభొట్ల ఫణికుమార్‌శర్మబుధవారం హర్షం వ్యక్తం చేశారు. అర్చకుల పెండింగ్ వేతనాలు విడుదల చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేణుగోపాలరావుకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం నూతనంగా గత సంవత్సరంలో జూన్ నెలలో సుమారు 3000 మంది అర్చకులను నియమించబడి ఏడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని కనీస వేతనం, ఉద్యోగ భద్రత కావాలని ఛలోసెక్రటేరియట్ కార్య క్రమానికి పిలుపునిచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హట్కూర్ వేణుగోపాలరావు ద్వారా అర్చక సంఘ ప్రతినిధులను పిలిపించి అర్చకుల సమస్యలు తెలుసుకొని వెంటనే వేతనాలు విడుదల చేయాలని ఆదేశించారని తెలిపారు. సుమారు 6,500 మంది అర్చకులకు ఏడు నెలల వేతనాలు విడుదల చేసినందుకుగాను గ్రామీణ ప్రాంతాలలో ఉన్న అర్చకుల కుటుంబాలను

## కృష్ణయ్య మృతదేహానికి నివాళులర్పించిన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



నేరేడుచర్ల వార్త విలేకరి, సీనియర్ జర్నలిస్ట్ పానుగంటి కృష్ణయ్య మృతదేహాన్ని మంగళవారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో టియుడబ్ల్యుజె ఐజె యు రాష్ట్ర కార్యవర్గసభ్యులు చలసాని శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, గ్రామీణ విలేకరులసంఘం రాష్ట్రనాయకులు దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, టి.ఎన్.స్వామి తదితరులు సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించారు. కృష్ణయ్య కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో జర్నలిస్ట్‌లు ముచ్చర్ల గోపాలకృష్ణ, రాజు, నాగుల్‌మీరా, ప్రతాప్, సతీష్, బుడిగ శంకర్, చామకూరి వీరయ్య, బొళ్ల సుధాకర్, కొంపల్లి కృష్ణారావు, వనపర్తి శ్రీనివాస్, రాగిరెడ్డి నర్సిరెడ్డి, కొంజేటి ప్రభాకర్‌రావు, దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డి, బిజెపి జిల్లా నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మహాసౌరయాగ మహోత్సవం

మేళ్లచెరువు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం త్రిచ మహాసౌర అరుణద్వాదశావరణ పూర్వక మహాసౌరయాగ మహోత్సవ కార్య క్రమాలు, హోమములు, అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, సూర్యనమస్కారములు, విశేష అర్చనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, సీతాకుమారి, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సాయిగోపాలశర్మ, సాయిశర్మ, ప్రసాదాచార్యులు,మోహనకృష్ణమా చార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మోతె,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని నరసింహపురం బ్రిడ్జివద్ద పాలేరు వాగునుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం పట్టుకున్నట్లు ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపారు. ఎవరైనా పాలేరు వాగులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీ న ర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

స్థానిక శ్రీగణపతిస్వామివారి దేవాలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి దేవాలయంలో బుధవారం సందర్భంగా గణపతి సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివ విష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పద్యపఠనం విద్యార్థుల మేధాశక్తిని పెంపొందిస్తుంది

## -ఎంఈఓ నాగయ్య

శాలిగౌరారం,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :

పద్యపఠనం చేయటం వల్ల విద్యార్థుల మేధాశక్తిని ఎంతో పెంపొందిస్తుందని, ప్రతి విద్యార్థి పద్యపఠనంను చేయించడానికి ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని శాలిగౌరారం మండల విద్యాశాఖాధికారి మేక నాగయ్య అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శాలిగౌరారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తెలుగు వికాస వేదిక ఆధ్వర్యంలో పద్య పఠన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఎం.నాగయ్య ముఖ్యఅతిధిగా విచ్చేసి విద్యార్థులు ఆణిముత్యాలు లాంటి పద్యాలను అలవోకగా పట్టించారని, వారి నైపుణ్యం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఉపయోగపడుతుందన్నారు. పద్యపఠనం పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆయన మెమొంటోలు, బహుమతులు అందజేశారు. ఈ



కార్యక్రమానికి బి.వెంకటేశం అధ్యక్షత వహించగా తెలుగు పండిట్ ఉపాధ్యాయులు మారోజు వెంకటాచారి, పి.శంకర్, డి.శంకర్, వి.సైదులు, దాచవరం జగదీష్ బాబు, కొయ్యడ శివశంకర్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# యోగానందలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి

## -అధిక సంఖ్యలో రానున్న భక్తులు

నాగారం,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :

జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమైయ్యాయి. ప్రతి సంవత్సరం మాఘశుద్ధ పౌర్ణమి మొదలు కొని 18 రోజులపాటు ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. దేవాలయానికి రంగులు వేసి ఆలయాలను శుభ్రం చేసి తగు ఏర్పాట్లు చేశారు. తొలి మూడు రోజులు అధ్యయనోత్సవాలు జరుగుతాయి. 23న ధ్వజారోహణం, 24న కళ్యాణోత్సవం, 26న రథోత్సవం, 28న పొన్నోత్సవం, మార్చి 5న పారువేట కార్యక్రమాలు జరగనున్నాయి. ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలిరానున్నారు.

-అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు

బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి రోజు ఆలయంలో అన్నదానం జరగనుంది. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు.



మూడు రోజులపాటు కబడ్డీ పోటీలు కూడా ఉండున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, కార్య నిర్వహణ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి బ్రహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నాగారం,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :

నాగారం మండల పరిధిలోని నరసింహులగూడెం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నర్సింహుగూడెం యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా కంబాల మల్లేష్, ఉపాధ్యక్షుడిగా వేముల సాయి, ప్రధాన కార్యదర్శిగా ధరావత్ సురేందర్, కార్యదర్శిగా పొర్ల యుగేందర్, కోశాధికారిగా ధరావత్ సుమన్, సహాయ కార్యదర్శిగా ధరావత్ శ్రీకాంత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మెరుగు సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లకంటి సోమన్న నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం యూత్ అధ్యక్షుడు కంబాల మల్లేష్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులకు త్రేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఇంచార్జ్ వల్లాల భానుప్రకాశ్, చిత్తలూరి ఎల్లయ్య,



లింగాల నర్సయ్య, మల్లయ్య, వెంకన్న, బాషా, యాదగిరి, నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ మోడీ రావాలి

నాగారం,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :

దేశం సుభిక్షంగా ఉండాలంటే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మళ్లీ మోడి కావాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్రలో పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడే ప్రజల సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, రాష్ట్ర నాయకుల బొబ్బ భాగ్యరెడ్డి, మండల అధ్యక్షులు మొల్కాపురి చిరంజీవి, ప్రధాన కార్యదర్శి దేశగాని నరసయ్య, పుల్లాచారి, గిరిప్రసాద్, భాష, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు చల్లా తేజ సహకారం అభినందనీయం

నూతనకల్,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా తేజ ఆర్థిక సహాయంతో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్,ప్యాడ్లు ,పెన్నులు పంపిణీ చేయడం అభినందనీయం అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాసిత్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి అభ్యసిస్తున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ తోపాటు పరీక్ష ప్యాడ్లు ,పెన్నులు అందజేశారు.లింగంపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్, నాయకులు గంగయ్య, దయాకర్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సైదులు,పాఠశాల ఉపాధ్యా యులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి వార్త




# ముగిసిన రాష్ట్రస్థాయి అండర్ -16 కబడ్డీ పోటీలు

- హోరాహోరీగా సాగిన కబడ్డీ పోటీలు
- బాలుర విభాగంలో మొదటి బహుమతి హైద్రాబాద్
- బాలికల విభాగంలో రంగారెడ్డి జిల్లా

చింతలపాలెం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



చింతలపాలెం మండలకేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అండర్ –16 సబ్ జూనియర్ బాల, బాలికల టోర్నమెంట్ కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగి రాత్రి ముగిసాయి. ఫైనల్ మ్యాచ్ కావడంతో క్రీడా ప్రాంగణం మొత్తం వీక్షకులతో నిండిపోయింది. బాలుర విభాగంలో మొదటి బహుమతి హైద్రాబాద్ జట్టు. రెండవ బహుమతి మేడ్చల్ జిల్లా. మూడవ బహుమతి నాగర్‌కర్నూల్ జిల్లా, మహబూబ్‌నగర్ జిల్లా జట్లు కైవసం చేసుకున్నాయి. బాలికల విభాగంలో రంగారెడ్డి జిల్లా, రెండవ బహుమతి కొత్తగూడెం జిల్లా, తృతీయ బహుమతి నల్లగొండ, నిజామాబాద్ జిల్లాలు దక్కించుకున్నాయని క్రీడా నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు, క్రీడా నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన యువకుడు

శాలిగౌరారం,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :

శాలిగౌరారం మండలం ఆకారం గ్రామంలో ప్రియుడు ఇంటి ముందు టెంట్ వేసుకుని ధర్నా చేసిన ప్రియురాలు, ఆమె బంధువులు. ఆకారం గ్రామానికి చెందిన వెంకటేష్, స్వప్న గత నాలుగు సంవత్సరాలుగా ప్రేమించుకున్నారు. . ఇప్పుడు పెళ్లి చేసుకోమంటే నిరాకరిస్తూ వెంకటేష్ తన బంధువులు అక్కచెల్లెలు అమ్మానాన్న మాటలు వింటూ పెళ్ళికి నిరాకరిస్తున్నాడని స్వప్న ఆరోపిస్తుంది. గతంలో వెంకటేష్‌కు వర పూజకు పదివేల కట్నం ఒక తులం బంగారం ఇవ్వడం కూడా జరిగిందని, వాటిని కూడా వాళ్లు వాడుకున్నారని స్వప్న ఆరోపించింది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు తనకు జరిగిన అన్యాయానినకి గుర్తించి న్యాయం చేయాలని స్వప్న కోరుతుంది. నాకు న్యాయం జరగకుంటే ఇక్కడే ధర్నా నిర్వహిస్తానని తెలిపింది.

# నూతన డిఎస్పీని సన్మానించిన తొనుకునూరి సైదులు గౌడ్

నూతనకల్,21ఫిబ్రవరి,ప్రభాతవార్త:

సూర్యాపేట నూతన డిఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జి.రవికుమార్‌ను మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు బుధవారం సూర్యాపేటలోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి,అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తొనుకునూరి సైదులుగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# మేడారం భక్తులకు గూడూరు నుండి ఆర్టీసి సేవలు

గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త




మేడారం జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యం దృష్ట్యా మహబూబాబాద్ ఆర్టీసి డిపో ఆధ్వర్యంలో గూడూరు నుండి తమ సేవలందిస్తున్నారు. ఈమేరకు గూడూరు బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పాయింట్ ద్వారా మేడారంకు బస్సులు పంపిస్తున్నారు. ప్రతి రెండేళ్లకొకసారి జరిగే మేడారం మహాజాతరకు గూడూరు ప్రాంత భక్తులు తరలి వెళ్లేందుకు గత కొన్ని సంవత్సరాలుగా గూడూరు ఆర్టీసి పాయింట్ ఏర్పాటు చేసి బస్సులు పంపిస్తున్నారు. ఈ క్రమంలో ఈసారి కూడా మేడారం పాయింట్ ఏర్పాటు చేయగా మంగళ, బుధవారాల్లో 20 బస్సుల వరకు గూడూరు నుండి భక్తులు తరలివెళ్లారు. పాయింట్ ఇంచార్జ్లో ఒకరైన కండక్టర్ ఎస్కె అంజద్‌పాషా మాట్లాడుతూ డిపోమేనేజర్ శివప్రసాద్ నేతృత్వంలో గూడూరు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన పాయింట్ నుండి ప్రత్యేక బస్సుల్లో మేడారం భక్తులను తరలిస్తున్నట్లు తెలిపారు. పాయింట్ ప్రారంభించిన మంగళవారం రోజు 12 బస్సుల్లో భక్తులను తరలించగా బుధవారం మధ్యాహ్నం వరకు 9 బస్సుల్లో భక్తులు తరలివెళ్లినట్లు తెలిపారు. జాతరకు వెళ్లే మగవారికి పెద్దలకు రూ. 290, పిల్లలకు రూ.170లు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఒరిజినల్ ఐడి ప్రూఫ్ చూపిన మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నట్లు తెలిపారు. జాతర ముగిసే వరకు పగలు, రాత్రి ఈ పాయింట్ నుండి తమ సేవలు అందించనున్నట్లు తెలిపారు. శిబిరంలో కండక్టర్లు భూక్య రమేష్, ఈశ్వర్, డ్రైవర్లు శ్రీనివాసులు, రమేష్ ఉన్నారు. ఇదిలా ఉండగా మేడారం వెళ్లే భక్తులకు మంచినీటి సౌకర్యం దృష్ట్యా స్థానిక కెకె వాటర్‌ప్లాంటు యజమాని కోరె కుమారస్వామి ఆధ్వర్యంలో మినరల్ వాటర్‌ను ఉచితంగా అందజేస్తున్నారు.

# జాతర వలంటీర్లకు యువ ఫౌండేషన్ టీ షర్టులు

గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మండలంలోని వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మ జాతరలో వలంటీర్లుగా వ్యవహరిస్తున్న వారికి మట్టెవాడకు చెందిన యువ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో టీ షర్టులు పంపిణీ చేసారు. ఈమేరకు బుధవారం జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 50 మంది వలంటీర్లకు ఈ టీ షర్టులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మూతి భద్రి మాట్లాడుతూ జాతరకు తరలివచ్చే భక్తులు మన జాతర-మన శుభ్రత, మన అడవి-మన భాధ్యత అనే విధానంతో వ్యవహరిస్తూ తల్లుల దీవెనలు పొందాలని కోరారు. ప్లాస్టిక్ రహిత జాతరగా ఉంచేందుకు అందరు భాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు గట్టి శ్రీనివాస్, జాతర ప్రధాన పూజారి దారం సిద్దు, వాసం రమేష్, దారం నరేష్, పోతయ్య, పూజారులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ,ఫిబ్రవరి21, ప్రభాతవార్త :



మండలంలోని వివిధ గ్రామాలలోని ఆడపడుచుల పెండ్లిళ్ల ఇటీవల కాలం జరుగగా ప్రభుత్వం నుండి మంజూరి అయిన 46 కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని లబ్దిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ.. తెలంగాణ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి తోడ్పడుతుందని, ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు పర్చి నిరూపిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు, జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమ బాల నర్సింహ, ఎంపీటీసీ కుందారపు యశోద కోమరయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, లబ్దిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అటు చింతలగట్టు...ఇటు గబ్బిలాలమడుగు

## గూడూరు మండలంలో జాతర జోరు షురూ
## గద్దెలపై కొలువుదీరిన సారాలమ్మ తల్లి
## నేడు గద్దెలకు చేరనున్న సమ్మక్క తల్లి
## వనదేవతలను దర్శించుకోనున్న ఎమ్మెల్యే

గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

గూడూరు మండలంలో కూడా సమ్మక్క, సారాలమ్మ జాతరల జోరు ప్రారంభమైంది. మేడారం జాతరకు అనుబంధంగా ప్రతి సారి నిర్వహించే ఇక్కడి జాతరల ప్రాంగణాలు కూడా సిద్దమై భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి. మండలంలోని మచ్చర్ల అటవీ ప్రాంతంలోని వట్టెవాగు చింతలగట్టు, ఏపూరు ప్రాంతంలోని పాకాలవాగు గబ్బిలాలమడుగు జాతర ప్రాంగణాల్లో భక్తుల కోలాహలం మొదలైంది. తుడుం మోతలు, శివసత్తుల పూనకాల కేకలు, వడ్డెల నృత్యాల గజ్జెల చప్పుళ్లు మారుమోగుతున్నాయి. తొలిరోజు మండలంలోని మట్టెవాడ గ్రామానికి చెందిన పెనక వంశీయులు వెంకన్న ఇంటి నుండి చింతలగట్టు జాతరకు కాలినడకన సారాలమ్మ తల్లిని ఘనంగా తరలించగా మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో అర్రెం వంశీయులు వీరస్వామి ఇంటి నుండి సారాలమ్మ తల్లిని గబ్బిలాలమడుగుకు తరలించారు. అదే విధంగా జగన్నాయకులగూడెం నుండి పగిడిద్దరాజు, మచ్చర్ల శివారు కొముంభీంనగర్ నుండి గోవిందరాజులు, గోపాలపురం నుండి నాగులమ్మ, గరిమెళ్ల నుండి జంపన్న దేవతలను చింతలగట్టు జాతరలోని గద్దెలపైకి తరలించారు. అదేవిధంగా గబ్బిలాలమడుగు జాతరకు మండలంలోని మచ్చర్ల గ్రామం నుండి పగిడిద్దరాజు, దామరవంచ నుండి నాగులమ్మ, బ్రాహ్మణపల్లి నుండి గోవిందరాజులు, పాకాలవాగు సమీపం నుండి జంపన్న దేవతలను పూజారుల ఆధ్వర్యంలో గద్దెలకు తరలించారు. ఈ రెండు జాతర ప్రాంగణాలకు సారాలమ్మతల్లితో సహ పలువురు వనదేవతలు గద్దెలకు చేరడంతో జాతరకు తరలివచ్చిన భక్తులు దేవతలను దర్శించుకొని మురిసిపోయారు. సారాలమ్మ తల్లుల రాక కొంత ఆలస్యమైన వారి రాకకోసం భక్తులు భక్తి పారవశ్యంతో ఎదురు చూసారు. జాతర ప్రాంగణాల్లో వనదేవతలకు అక్కడి పూజారులు, వడ్డెలు ప్రత్యేక పూజలు నిర్వహించి గద్దెలపైకి చేర్చారు. సారాలమ్మ తల్లులను గద్దెలకు తరలించే ఘట్టం రెండు ప్రాంతాల్లో ఆధ్యంతం ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.

నేడు గెద్దలకు చేరనున్న సమ్మక్క...

వట్టెవాగు చింతలగట్టు, పాకాలవాగు గబ్బిలాలమడుగు జాతర ప్రాంగణాలకు ఈనెల 22న సమ్మక్క తల్లి గద్దెలకు చేరుకోనుంది. భక్తులు ఎంతో ఉత్కంఠ భరితంగా ఎదురు చూసే ఈ పవిత్ర ఘట్టం మరి కొన్ని గంటల్లో ఆవిష్కృతం కానుంది. కుంకుమ భరిణెల రూపంలో సమ్మక్క తల్లిని గద్దెలకు తరలిస్తారు. మండలంలోని మట్టెవాడ సమీపంలోని సూర్యుని గుట్ట నుండి సమ్మక్క తల్లిని చింతలగట్టు వట్టెవాగు జాతరకు పూజారులు తరలించనున్నారు. అదేవిధంగా మండలంలోని మచ్చర్ల సమీపంలోని కుచ్చలగుట్ట నుండి సమ్మక్క తల్లిని గబ్బిలాలమడుగు జాతరకు



తరలించనున్నారు. చింతలగట్టు జాతర వద్ద సమ్మక్క తల్లిని గద్దెకు చేర్చే ఘట్టం కనువిందు చేస్తుంది. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ వేడుకలో పాల్గొని సమ్మక్కతల్లిని గద్దెకు చేర్చే ప్రక్రియకు ఊపును తెస్తారు. ఈ వేడుక సందర్భంగా జాతర సమీపంలోని జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు రెండు గంటల పాటు స్థంభించిపోతాయి.



వనదేవతలను దర్శించుకోనున్న ఎమ్మెల్యే...

మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ ఈనెల 22న వట్టెవాగు చింతలగట్టు, పాకాలవాగు గబ్బిలాలమడుగు జాతర ప్రాంగణాలను సందర్శించనున్నారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి జాతర ప్రాంగణాలకు ఎమ్మెల్యే వెళ్లి వనదేవతలను దర్శించుకోనున్నారు. జాతర నిర్వాహకులు ముందుగానే ఎమ్మెల్యేను ఈ జాతరకు ఆహ్వానించిన క్రమంలో తల్లులను దర్శిం చుకోనున్నట్లు కాం గ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు తెలిపారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మండలంలో నిర్వహించే పలు కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు తెలిపారు.



# లోక్ సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల పాత్ర కీలకం

**- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** లోక్ సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలకు నియమించబడిన నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన విధులను, బాధ్యతలను ఎన్నికల నిబంధన ప్రకారం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. నోడల్ అధికారులు వారి విధులు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఈవీఎంస్, కర్చుల నమోదు వివరాల గురించి విప్పర్ల రమేష్ వివరించారు. పోలింగ్ స్టేషన్‌లో మౌలిక వసతులు, స్విప్, మాన్ పవన్‌పై వెంకటేశ్వర్లు, పోస్టర్ ఓటింగ్, పోలింగ్ మేనేజ్మెంట్, రవాణా పై శ్రీనివాసరావు పిపిటి




ద్వారా నోడల్ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ట్రైనింగ్ మేనేజ్మెంట్ న్యూ మోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు విప్పర్ల రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి నివారణలో పోలీస్ యంత్రాంగం పటిష్టంగా పని చేస్తుంది



- గంజాయి వి క్రేత అరెస్ట్
- మేళ్లచెరువు పిఎస్‌లో ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు
- విద్యార్థులు వ్యసనాలకు అలవాటు పడొద్దు
- మంచి భవిష్యత్ లక్ష్యంగా పెట్టుకొని కష్టపడాలి
- తల్లిదండ్రులు పిల్లలను, ఉపాధ్యాయులు విద్యార్థులను గమనిస్తూ ఉండాలి

**చింతలపాలెం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** గంజాయి నివారణలో జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టంగా పని చేస్తుందని అందువల్లనే పకా ( సమాచారంతో గంజాయి సరఫరా చేసేవారిని గుర్తించి అరెస్టులు చేస్తున్నామని జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే వెల్లడించారు. ఇందులో భాగంగా బుధవారం మేళ్లచెరువు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎస్ఐ పరమేష్ సిబ్బందితో కలిసి రేవూరు రోడ్డునందు వాహనాలు తనిఖీలు చేస్తు ండగా ఒక విద్యార్థి వద్ద కొంత గంజాయి లభించింది. అతని సమాచారం మేరకు నిఘా ఉంచి జగ్గయ్యపేటకు చెందిన బొజ్జగాని రోహిత్ అనే యువకుడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, అతని వద్ద 120 గ్రాముల గంజాయి గుర్తించి సీజ్ చేసినట్లు ఎస్పి తెలిపారు. విద్యార్థిపై, సరఫరా చేసే వ్యక్తిపై ఇరువురిపై ఎన్‌డిపిఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గంజాయి వినియోగించే,



అమ్మేవారు, సరఫరా చేసేవారి పూర్తి సమాచారం ఉందని అందరిపై నిఘా ఉంచామన్నారు. గంజాయి సరఫరా చేయడం, అమ్మడం, త్రాగటం నేరం, ఈ రకమైన నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయితో యువత భవిష్యత్‌ను కోల్పోతున్నారని మాట్లాడారు. గ్రామీణ యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, చిన్న చిన్న ప్యాకెట్లలో గ్రామాలకు గంజాయి తెచ్చి విద్యార్థులకు, యువత కు అలవాటు చేసి తర్వాత అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. ఇలాంటి మాయలో పడవద్దని, గంజాయి మత్తుకు బానిసలు కావద్దని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు విద్యార్థుల అలవాట్లను, పిల్లల అలవాట ్లను ప్రత్యేకంగా గమనించాలన్నారు. గంజాయి నిర్మూలనలో పోలీస్ వారితో సహకరించి సమాచారం అందించి పిల్లల భవిష్యత్‌ను కాపాడాలని ఎస్పి అన్నారు. గంజాయి పట్టుబడి చేయటంలో బాగా పనిచేసిన ఎస్ఐ పరమేష్‌ను, సిబ్బందిని అభినందించారు, ఈ కార్యక్రమంలో కోదాడ ఇన్స్పెక్టర్ రాము, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో

# ఓ దళిత మహిళ ఆవేదన..

కందులవారిగూడెం మాజీ సర్పంచ్ భర్త ఉద్యోగం నుండి తీసేశాడని ఆవేదన...

మల్టిపర్పస్ వర్కర్‌గా మూడేండ్లుగా విధులు,

ఇటీవల పాలవర్గం తీర్మాణంతో తొలగింపు...

అనారోగ్యానికి గురై కిడ్నీ ఆపరేషన్ చేసుకుంటే కనీసం దయదక్షిణ్యాలు లేకుండా తొలగించారని మహిళ ఆవేదన....



**ప్రభాతవార్త సూర్యాపేట :** సూర్యాపేట జిల్లాలోని నేరేడుచర్ల మండల పరిధిలోని కందులవారిగూడెం గ్రామానికి చెందిన దళిత మహిళ గందుల జ్యోతి జిల్లా కలెక్టరేట్‌లోని డీపీవో కార్యాలయం ముందు బుధవారం తన గోడును వెళ్లబోసు కుంది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 25 ఏండ్లుగా తన తండ్రి అదే గ్రామంలో మల్టీపర్పస్ వర్కర్‌గా విధులు నిర్వహించి చనిపోయాడని తెలిపింది. ధీంతో తాను తన తండ్రి స్థానంలో గత మూడేళ్ల క్రితం గ్రామపంచాయతీ పాలకవర్గ ఆమోదంతో మల్టీపర్పస్ వర్కర్‌గా చేరి గ్రామంలో పనిచేస్తున్నాను... తాను భర్తకు దూరంగా ఉంటూ తనకున్న కుమారుడి కుమార్తెను మిర్యాలగూడలోని ప్రభుత్వ హాస్టల్లో ఉంచి చదివించుకుంటున్నాను. నా తండ్రి స్థానంలో నన్ను ఉద్యోగుల చేర్పించడానికి అప్పుడున్న సర్పంచ్ భర్త వేం అనంతరెడ్డి తనను లైంగికంగా వాడుకోవడమే కాకుండా, తనకు తన తండ్రి ఉద్యోగం ఇప్పివ్వాలంటే కొంత నగదు అధికారులకు ఇవ్వాలని చెప్పి తన దగ్గర నుండి నగదు తీసుకున్నాడని తెలిపింది. గత నాలుగు నెలల క్రితం తనకు కిడ్నీ ఆపరేషన్ కావడంతో కనీసం కృతజ్ఞత లేకుండా ఓ దళిత మహిళా అని చూడకుండా సర్పంచ్ భర్త నీవు నాకు ఏ రకంగా పనికిరావని, ఇక నీతో నాకు అవసరం లేదని మొహం మీదనే తనకు ఆరోగ్యం భాగాలేని సమయంలో చెప్పాడని తెలిపింది.. అంతటితో ఆగకుండా తనపై కక్ష పెంచుకొని అప్పుడున్న బీఆర్ఎస్ ప్రభుత్వ అండతో అధికారులకు మాయమాటలు చెప్పి తప్పుడు రికార్డులు సృష్టించి పాలకవర్గాన్ని నమ్మించి తనను తొలగించాలని తీర్మానం తన భార్యతో పెట్టించాడని తెలిపింది..వెంటనే విధుల నుండి తొలగించారని జ్యోతితన ఆవేదనను తెలిపింది..ధీంతో తాను పలుమార్లు డీపీవో కార్యాలయానికి వచ్చి ఎన్నిసార్లు తన గోడును వెళ్లబుచ్చిన అధికారులు తనను పట్టించుకోకుండా అప్పుడున్న స్థానిక బీఆర్ఎస్ నాయకులతో చెప్పించి తనని బెదిరించాడని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వమైన స్పందించి తనకు న్యాయం చేస్తుందని నమ్ముతున్నాని తెలిపింది, ఇదే విషయాన్ని అధికారులకు తెలియజేయడానికి వచ్చానని కానీ కొందరు డీపీవో కార్యాలయంలో ఉన్న సిబ్బంది పోలీసులతో తనను బయటకు పొమ్మని బెదిరిస్తున్నారని తెలిపింది.. తనను కావాలని బెదిరిస్తుంది...మాజీ సర్పంచ్ భర్త వేం ఆనంతరెడ్డి తనను కావాలని జ్యోతి బెదిరిస్తుందని, గతంలోనే కేసు పెట్టి నా పరువు, ప్రతిష్టను దెబ్బతీ యాలని చూస్తుందని అనంతరెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ ఆమోదం తెలిపి ఆమెను తొలగించిరని దానితో తనకు ఎం సంబంధమన్నారు.

# వరస ప్రమాదాలపై సమీక్షా..నివారణ చర్యలు

**-గంజాయి, అక్రమ ఇసుకపై ప్రత్యేక దృష్టి**

**-మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు**

**మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మిర్యాలగూడ పట్టణంలో నార్కట్‌పల్లి-అద్దంకి ప్రధానరహదారిపై ఇటీవల జరిగిన వరస రోడ్డు ప్రమాదాలపై మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు దృష్టిసారించారు. బుధవారం నందిపాడ్‌బైపాస్ వద్ద రహదారిని మిర్యాలగూడ మోటర్‌వెహికిల్ ఇన్స్ పెక్టర్ వీరస్వామితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ హైవేలపై వాహనచోదకులు నిబంధనలు పాటించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు తరుచుగా జరుగుతున్నాయన్నారు. రహదారి నిర్మాణంలో ప్రమాద సూచకలు, స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సి న అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ కోసం ఏర్పాటు చేసిన సబ్ కంట్రోల్‌బాక్సు ల వలన ఎలాంటి ఉపయోగం లేకపోగా ట్రాఫిక్‌కు అడ్డంగా మారాయని, వాటిని తొలగిస్తామన్నారు. నందిపాడ్ బైపాస్‌తో పాటు రైల్వేస్టేషన్‌కు వెళ్లే రోడ్డు, చింతపల్లి బైపాస్ రోడ్డుల వద్ద స్పీడ్ బ్రేకర్లు, రేడియం స్కికర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గంజాయి, దొంగతనాలు, పిడిఎస్ బియ్యం, ఇసుక అక్రమ రవాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టి కట్టడి చేస్తామన్నారు. గతంలో



రౌడీషీటర్లు, అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టిపెడుతామన్నారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సిఐ నాగార్జున, ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్, ఎస్ఐ రాంబాబు,కౌన్సి లర్ ఉదయ్‌భాస్కర్‌గౌడ్, నాయకులు గోవింద్‌రెడ్డి, టోల్‌ప్లాజా మేనేజర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటు నమోదుకు గడువు పెంపు

**-అర్హులు ఓటు నమోదు చేసుకోవాలి**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్‌రావ్**



**ప్రభాతవార్త, సూర్యాపేట:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు వచ్చే మార్చి 14 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్‌రావ్ తెలిపారు. బుధవారం ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్.పి నాగేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో అర్హులైన పట్టభద్రులు ఇంకా మిగిలి ఉన్న వారు మార్చి 14 వరకు ఓటరుగా నమోదు కావాలని సూచించారు. అదేవిధంగా ఇప్పటివరకు 47291 మంది దరఖఆస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం రాజేశ్వరరావు, బిఆర్ఎస్ నుండి కరుణాకర్, బిజేపీ అబిడ్, సిపిఎం కోటా గోపి, బిఎస్‌పి స్టాలిన్, వైఎస్ఆర్ నుండి డి.రమేష్, ఎన్నికల డిటి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.